శ్రీమతే రామానుజాయ నమః



శ్రీ దేవరాజగురు (ఎఱుమ్బియప్పా) ప్రణీతమైన

చరమగురునిర్ణయము

(ఆంధ్రానువాదసహితము)

అనువక్త

పండితరత్న, వేదాన్తవాచస్పతి

ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఏ. శింగరాచార్యులుగారు

ప్రకాశకులు

శ్రీమతి వేదాల కృష్ణకుమారి,

శ్రీమాన్ వేదాలరంగనాథ్ దంపతులు

2010

చరమగురునిర్ణయము - ఆంధ్రానువాదసహితము

పండితరత్న, వేదాన్తవాచస్పతి
ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఏ. శింగరాచార్యులుగారు

ప్రథమ ముద్రణ : ఏప్రిల్ 2010
ప్రతులు : 500
సందర్భం : భగవద్రామానుజుల అవతారోత్సవం
ఆవిష్కరణం : 20-4-2010
వేదిక : కళాభారతి ఆడిటోరియం, విశాఖపట్టణం.
వెల : అమూల్యము.
అన్నిహక్కులు : వ్యాఖ్యాతవే.
ముఖచిత్రం : భగవద్రామానుజులు, శ్రీ పెరుంబూదూర్

ఈ గ్రంథం శ్రీమతి వేదాల కృష్ణకుమారి, శ్రీమాన్ వేదాల రంగనాథ్ దంపతులచే ఆచార్య కైంకర్యరూపంగా భక్తిశ్రద్ధలతో ముద్రింపబడినది.

శ్రీదేవరాజాఖ్యగురుప్రణీతాం రస్యాం కృతిం శ్రీయతిరాజభక్తాః ।
శ్రీరంగరామానుజయోగివీక్షాపూతా మియం వీక్ష్య ముదం లభంతామ్ ॥

ప్రతులకు : శ్రీమాన్ వేదాల శ్రీరామాచార్యులు
ప్లాట్ నెం.12, సెక్టార్ నెం.11
ఎం.వి.పి. కాలనీ, విశాఖపట్టణం
ఫోన్ : 98859 49212

డి.టి.పి. : ప్రశాంతి, జయలక్ష్మి, చంద్రశేఖర్, తిరుపతి.
ప్రింటింగ్ : సి.ఎన్. ప్రింటర్స్, ప్రకాశంరోడ్, తిరుపతి.

పరమహంసపరివ్రాజకాచార్య
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగరామానుజ జీయర్‌స్వామివారు
శ్రీమత్ ఉపనిషత్ సిద్ధాన్తపీఠం, కాకినాడ

మంగళాశాసనములు

'చరమగురునిర్ణయ' శ్రీకోశము మిక్కిలి అపురూపమైనది. ప్రపన్నులందరూ అవశ్యము ఎరుగవలసినది. అట్టి శ్రీకోశమును ఆంధ్రానువాదముతో అందిస్తున్న **శ్రీ ఉ.వే. శ్రీమాన్ శింగరాచార్యస్వామివారికి, శ్రీమాన్ రంగనాథ్, శ్రీమతి కృష్ణకుమారి దంపతులకు** అనేకానేక మంగళాశాసనములు.

'చరమ ఉపాయము' తానే అని పరమాత్మ గీతలో అనుగ్రహించాడు. సకలశాస్త్ర తాత్పర్యమైన శ్రీవచనభూషణగ్రంథములో పిళ్ళైలోకాచార్య స్వామివారు చరమోపాయనిష్ఠల విషయమును మరింత వివరించి ఆచార్యాభిమానమే ఉత్తారకము అని నిరూపించారు. అట్టి ఆచార్యపదము పర్యవసించేది భగవద్రామానుజులయందే అని స్పష్టము చేసిన శ్రీకోశమే ఎఱుంబి అప్పా అనుగ్రహించిన చరమగురునిర్ణయము.

తరతరాలనుండి తమకు లభించిన సంప్రదాయరహస్యజ్ఞానమును ఆర్తులకు ఉదారంగా లభింపజేస్తున్న శ్రీమాన్ శింగరాచార్యస్వామివారి విషయంలో ప్రపన్నులందరూ మిక్కిలి కృతజ్ఞతతో ఉండవలసినదే. సందేహం లేదు. వారు చేస్తున్న కృషి అనితరసాధ్యమని స్పష్టమే. వారికి మరొకమారు స్వరూపాను రూపముగా మంగళాశాసనములు చేస్తున్నాను.

ఇక, శ్రీమాన్ రంగనాథ్, శ్రీమతి కృష్ణకుమారి దంపతుల సంప్రదాయ నిరతి వారితో పరిచయమున్నవారందరికీ తెలిసినదే. వారి సోదరులు శ్రీమాన్ వేణుగోపాలాచార్యులవారు, శ్రీమాన్ శ్రీరామాచార్యులవారుకూడ మా ఆప్తవర్గములోనివారే. వారి కుటుంబములకు కూడ మంగళాశాసనము చేస్తూ.

— శ్రీరంగరామానుజ జీయర్



న్యాయవేదాన్త విద్వాన్, ఉ.వే. శ్రీమాన్

ఈయుణ్ణి రంగాచార్య స్వామివారు

భారద్వాజభవనం, నరసాపురం

సౌవస్తికం

పారారు మజ్జై తిరువేఙ్గడముని పట్టర్‌పిరాన్
ఆరామమ్ శూழ్ కోయిఱ్ఱన్దాళైఅణ్ణన్ ఎఱుమ్బియప్పా
ఏరారుమప్పిళ్ళై యప్పుళ్ళార్ వాదిబయఙ్కరన్
పేరాన్ద దిక్కయమ్ శూழ్ వరయోకియై చ్చిన్దియుమే

ప్రసిద్ధమైన పై పాశురంలో – తిరువేఙ్గడరామానుజముని, వానమామలైజీయర్ పరవస్తు పట్టర్‌పిరాన్ జీయర్, కోయిఱ్ఱన్దాళై అణ్ణన్, ఎఱుమ్బియప్పా, అప్పిళ్ళై, అప్పుళ్ళార్, ప్రతివాదిభయంకరమ్ అణ్ణన్ – అనే ఎనిమిది ప్రసిద్ధపండితులు శ్రీమణవాళ మహామునుల (ప్రధాన) శిష్యులని, వారికి అష్టదిగ్గజాల పేరని తెలుపబడింది. ఈ ఎనిమిదిమందిలో ఒకరైన ఎఱుప్పాయప్పా భగవద్రామానుజుల చరమగురుత్వాన్ని సహేతుకంగా నిర్ణయిస్తూ అనుగ్రహించిన లఘుకృతి – **చరమగురునిర్ణయమ్.**

"విష్ణు శ్శేషీ తదీయ శ్శుభగుణనిలయో విగ్రహః శ్రీశఠారిః శ్రీమాన్ రామానుజార్యః పదకమలయుగం భాతి రమ్యం తదీయమ్, తస్మిన్ రామానుజార్యే గురు రితి చ పదం భాతి నాన్యత్ర తస్మాత్ శిష్టం శ్రీమద్గురూణాం కుల మిద మఖిలం తస్య నాథస్య శేషః" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన ప్రాస్తావికశ్లోకంవల్ల భగవద్రామానుజులవారిలోనే గురుశబ్దానికి ముఖ్యవృత్తి అని వ్యక్తమవుతున్నది. మిగిలిన పూర్వోత్తరాచార్యవర్గానికి ఉపకారకత్వరూపమైన గురుత్వమే తప్ప ఉత్తారకత్వం లేదు. ఈ విషయాన్నే ఎఱుమ్బియప్పా ప్రకృతగ్రంథంలో రమ్యంగా నిరూపించారు.

ఈ గ్రంథం ఇంతవరకు తెలుగులిపిలో మూలంగాని, దీని అనువాదం కాని ముద్రింపబడకపోవడాన్ని గమనించి కుమారుడు **చి॥ శింగరాచార్యులు** దీనిని ఆంధ్రీకరించాడు. ఈ కృతిని మూలంతోపాటు అనువాదాన్ని ముద్రించడానికి ఆవశ్యకమైన ద్రవ్యాన్ని అమెరికావాసులు, సంప్రదాయంలో ఆదరాభిమానాలను కలవారైన **శ్రీమాన్ వేదాల రంగనాథ్, శ్రీమతి కృష్ణకుమారి దంపతులు** అందజేయడం ప్రశంసనీయం. వీరిని ప్రోత్సహించిన వీరి సోదరులు **శ్రీమాన్ వేదాల వేణుగోపాలాచార్యస్వామివారు (హైదరాబాద్), శ్రీమాన్ వేదాల శ్రీరామాచార్య స్వామివారు (విశాఖ), శ్రీమాన్ వేదాల యతిరాజసంపత్ కుమార్‌స్వామివారు (ఢిల్లీ)** ప్రశంసార్హులు. అంతేకాక, ఈ ప్రచురణను శ్రీమాన్ రంగనాథ్‌గారు తమ పితామహులు, **కీర్తిమూర్తులు శ్రీమాన్ వేదాల తిరువెంగళాచార్యస్వామి వారు, మాతామహులు, పరమపదవాసులు, శ్రీమాన్ తట్టా వేణుగోపాలాచార్య స్వామివారు, తల్లిదండ్రులు, కీర్తిమూర్తులు, శ్రీమతి వీరరాఘవమ్మ గారు, శ్రీమాన్ వేదాల కోనమాచార్యస్వామివార్ల** పవిత్ర సంస్మృతిగా చేయడం **'హేమ్నుః పరమామోదః".**

ఈసందర్భంలో శ్రీమాన్ వేదాల కోనమాచార్యస్వామివారితో దానునకు గల పరిచయాన్ని, సంబంధాన్నిగూర్చి స్మరించుకోవడం కర్తవ్యం. శ్రీమాన్ కోనమాచార్య స్వామివారితో నా చిన్నతనంనుండి గాఢమైన పరిచయం ఉన్నది. వారు సత్కుల సంజాతులు, ఆత్మగుణసంపన్నులేకాక, సంప్రదాయంలో చక్కని అభినివేశాన్ని, ఆచరణను కలవారు. లౌకికమైనవృత్తిని – రైస్‌మిల్లునిర్వహణద్వారా సాగించినా, తమ వైదికాచార వ్యవహారాలలో ఏమాత్రం లోటు కల్గడానికి అంగీకరించినవారు కారు. తమ సంతానాన్ని కూడ చక్కని సంప్రదాయశ్రద్ధను కలవారినిగా తీర్చిదిద్దారు. వీరికి నరసాపురంలో వేంచేసి ఉండే శ్రీ ఉడైయవర్ అర్చామూర్తి విషయంలో గల ప్రావణ్యం అపరిమితం. నరసాపురంలో జరిగే ఉడైయవర్ వార్షిక తిరునక్షత్రోత్సవాలలో చాలా శ్రద్ధతో, పట్టుదలతో గోష్ఠిలో అన్వయిస్తూ, దివ్యప్రబంధ పారాయణ కైంకర్యాన్ని చిరకాలం చేశారు. భాగవతతదీయారాధనకైంకర్యంలో కూడా అన్ని రీతులలో ఎంతో సహకరించారు. ఆ ఉత్సవాలలో మూడవ ఉత్సవం **"కోనమాచార్యులవారి ఉత్సవం"**గా ప్రసిద్ధంగా వ్యవహరింప బడడం దీనికి నిదర్శనం.

వీరు నేర్పిన సత్సంప్రదాయాన్ని వీరు కుమారులు అందరూ విడవకుండా ఈ నాటికీ అనుష్ఠిస్తూ ఉండడం చాలా అభినందించదగిన విషయం. శ్రీమాన్ కోనమాచార్య స్వామివారి కుమారులు నలుగురు వారి మాతామహులైన **శ్రీమాన్ తట్టా వేణుగోపాలాచార్యస్వామివారి** అనుగ్రహంవల్ల వారినుండి చక్కని సంస్కారాన్ని, శ్రీవైష్ణవ సంప్రదాయంలో గాఢమైన అభినివేశాన్ని పొందారు. తమ పితృపాదులు శ్రీమాన్ కోనమాచార్యస్వామివారి పేర ట్రస్ట్‌ను నెలకొల్పి, దానిద్వారా పలుసామాజిక సేవాకార్యక్రమాలను వీరు నలుగురు చేయడం ప్రశంసనీయం. శ్రీమాన్ కోనమాచార్యస్వామివారు నిజంగా ఆనందించే ఈ ముద్రణ కైంకర్యాన్ని నిర్వహిస్తున్న **శ్రీమతి & శ్రీమాన్ వేదాల రంగనాథ్ దంపతులను** నేను మనసార అభినందిస్తున్నాను. వీరికి ఇతోధికమైన సంప్రదాయసేవను చేసే శక్తి సామర్థ్యాలను శ్రీమన్నారాయణుడు, భగవద్రామానుజులు అనుగ్రహించాలని మంగళా శాసనాలను చేస్తూ, చి॥ కుమారుడు శింగరాచార్యులకు ఆశీస్సులను అంద జేస్తున్నాను. ఆస్తికులను, సంప్రదాయజ్ఞులను ఈ సద్గ్రంథాన్ని సద్వినియోగం చేసుకోవలసి నదిగా కోరుతున్నాను.

ఇట్లు, భాగవతవిధేయుడు
ఈయుణ్ణి రంగాచార్యులు

నరసాపురం
10-04-2010

శ్రీమతే రామానుజాయ నమః

యో నిత్య మచ్యుతపదాంబుజయుగ్మరుక్మ-
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే !
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

"శ్రీరామానుజార్యదివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతామ్ ।"

ఆనందానుభూతి

పండితరత్న, డా. ఈ.ఏ. శింగరాచార్యస్వామివారు దానునకు చిరపరిచితులు. వీరి తండ్రిగారు **న్యాయవేదాంతవిద్వాన్, ఉ.వే. శ్రీమాన్ రంగాచార్యస్వామి**వారు మా పితృపాదులు **ఉ.వే. శ్రీమాన్ కోనమాచార్యస్వామివారికి** అత్యంత సన్నిహితులు, శ్రేయోభిలాషులు.

శ్రీమాన్ శింగరాచార్యస్వామివారు ఆంధ్రవైష్ణవలోకమునకు అపారము, అనితరసాధ్యము అయిన సేవ చేయుచున్నారు. మహాసముద్రమునుండి అనర్ఘరత్నములను వెలికి తీసిన చందమున వీరు ద్రావిడభాషా పారావారంలో మునిగియున్న శ్రీవైష్ణవ సంప్రదాయ రహస్యగ్రంథములను వెలికితీసి, వానికి ఆంధ్రానువాదములను, కొండొకాచో చక్కని వ్యాఖ్యానములను, వెలయించి, ప్రచురించుటద్వారా శ్రీవైష్ణవశ్రీని అత్యంత తేజోమయము గావించుచున్నారు.

ఈ సందర్భములో దానునకు తమ పితామహమాతామహులు స్మరణకు వచ్చుచున్నారు. **ఉ.వే. శ్రీమాన్ వేదాల తిరువెంగళాచార్యులవారు** దానునకు పితామహులు; మఱియు ఉత్తారకాచార్యులున్ను. **ఉ.వే. శ్రీమాన్ తట్టా వేణుగోపాలాచార్యులవారు** దానునకు మాతామహులు, మఱియు ఉపకారకాచార్యులున్నూ. వీరు మహావైరాగ్యసంపన్నులు. వీరి ఆచార్య ప్రతిపత్తి అసాధారణమైనది. భగవద్రామానుజులే ఉపాయము, ఉపేయము అని ధ్రువముగ విశ్వసించి, వారి కైంకర్యమే పరమోత్తారకమని తలచి, తదనుగుణముగా జీవనము సాగించినవారు.

ఉ.వే. శ్రీమాన్ తట్టా వేణుగోపాలాచార్యస్వామివారు హిందూకాలేజి హైస్కూలు యాజమాన్యమునకు చెందిన బందరు (మచిలీపట్టణం) జవారుపేట బ్రాంచిలో ప్రధానోపాధ్యాయులుగా పేరు ప్రతిష్ఠలు గడించి, లౌకికవృత్తిని సమర్థవంతముగా నిర్వహిస్తూ, మఱొకవంక శ్రీవైష్ణవరక్షణదీక్షాదక్షులై తమకు సమయము దొరికినంతనే ఆంధ్రశ్రీవైష్ణవులకు ద్రావిడ ప్రబంధములయందు రుచి ఏర్పడునట్లు చేయుటకు కృషి చేసెడివారు. వీరి ఆచార్యులు **ఉ.వే. శ్రీమాన్ కందాళై వీరరాఘవాచార్యస్వామి వారు**. వీరు మోటూరు స్వామివారిగా లబ్ధప్రతిష్ఠులు. శ్రీమాన్ వీరరాఘవాచార్యులవారి దగ్గర మా మాతామహులు భగవద్విషయమును కాలక్షేపం గావించినారు. శ్రీశ్రీశ్రీ కుండలంస్వామివారుగా ప్రసిద్ధులైన **మహావిద్వాన్ ఉ.వే. శ్రీమాన్ వేంకట నరసింహాచార్య స్వామివారి** (శ్రీపెరుంబూదూర్) శ్రీపాదములను ఆశ్రయించినవారు. ఈ కుండలం స్వామివారి శిష్యులు **శ్రీమాన్ మందసా రామానుజాచార్యస్వామివారు** కూడా.

శ్రీమాన్ శింగరాచార్యులవారి కృషిని సాక్షాత్కరించుకొనుచున్న దానునకు ఆచార్యనిష్ఠ సంపూర్ణముగ కల్గిన మా పితామహమాతామహులు స్మృతిపథమునకు వచ్చుట దానుని భాగ్యమే.

ప్రస్తుతము, **శ్రీమాన్ శింగరాచార్యస్వామివారు,** శ్రీమణవాళమహామునులు అష్టదిగ్గజములలో నొకరైన, వారికి అత్యంతప్రియశిష్యులైన శ్రీ యెఱుమ్బియప్పావారిచే అనుగ్రహింపబడిన **"చరమగురునిర్ణయము"** అను తమిళగ్రంథమును ఆంధ్రీకరించు చున్నారని తెలిసినది. ఈ ఆంధ్రానువాదమును ముద్రించి ప్రకాశింపజేయు ఆర్థిక కైంకర్యమును (మా కుటుంబము) సమర్పింపవలయునని దానుడు ఆశపడినాడు. శ్రీమాన్ శింగరాచార్యస్వామివారిని ప్రార్థింపగా వారు నిండు మనస్సుతో మాపైగల ఆత్మీయతా భావముతోనూ, మా కుటుంబములతో గల చిరకాల పరిచయమువల్లను అంగీకారము తెలిపినారు. వారికి దానుడు సదా కృతజ్ఞుడు.

గ్రంథముద్రణకై దానుని సోదరుడు, అమెరికాప్రవాసి అయిన **చి డా॥ రంగనాథ్ ను, మఱియు వారి సతీమణి చి॥ సౌ॥ కృష్ణకుమారి** ప్రోత్సహించగా వారు సద్యఃఅంగీకరించి, నాకలలను సాకార మొనర్చినారు. వారికి అనేకానేక మంగళాశాసనములు. భగవద్భాగవత ఆచార్యసేవయందు మా మాతామహపితామహులు నడచిన త్రోవనే మా కుటుంబము సాగుచున్నదనగా శ్రీ ఎంబెరుమానార్ల కరుణాకటాక్షప్రసరణముయొక్క ఫలమే తప్ప వేఱొండు కాదని త్రికరణశుద్ధిగా నమ్ముచున్నాము.

శ్రీమాన్ శింగరాచార్యస్వామివారు చేయుచున్న ఈ శ్రీవైష్ణవసంప్రదాయ సాహిత్య సేవ నిరంతరముగా, ఇతోధికముగా సాగుటకు శ్రీతిరువేంగడముడైయాన్ వారికి సుదీర్ఘ ఆయువు, సుసంపన్నమైన ఐశ్వర్యము, సుపుష్టియుతమైన ఆరోగ్యమును ప్రసాదింతురుగాక యని ప్రార్థించుచూ-

విశాఖపట్టణం,
12-03-2010.

భగవద్భాగవత ఆచార్యవిధేయుడు
వేదాల శ్రీరామాచార్యదాసుడు

ఆత్మనివేదనం

"చరమగురునిర్ణయ"మనే ఈ లఘుగ్రంథాన్ని అష్టదిగ్గజాలనే పేరునుపొందిన మణవాళమహామునుల ప్రధానశిష్యులు, ఎనిమిదిమందిలో ఒకరైన ఎఱుమియప్పా (దేవరాజగురు) అనుగ్రహించారు. మణిప్రవాళశైలిలో రచింపబడ్డ ఈ కృతిలో **"చరమగురుశబ్దానికి ప్రధానలక్ష్యభూతులు భగవద్రామానుజులే"** అనే విషయం ప్రమేయం. దీనిని ఎఱుమ్బియప్పా పలు శంకా– తత్పరిహారాలరూపంలో వివరించారు. ఇంతవరకు ఈ కృతి మూలంగాని, వివరణంతోగాని తెలుగులిపిలో ముద్రింపబడలేదు. 1981వ సం॥ లో దీని మూలాన్ని మాత్రం తమిళలిపిలో **శ్రీవైష్ణవసింహ, ఉ.వే. శ్రీమాన్ ఎస్.కృష్ణస్వామి అయ్యంగార్,** (పుత్తూర్ అగ్రహారం, తిరుచ్చి) ముద్రించారు. దీనిని వెలికితీసి శ్రీవైష్ణవలోకానికి అందించిన మహనీయులు కీర్తిమూర్తులు, **ఉ.వే. శ్రీమాన్ పి.బి.కె. శ్రీనివాసాచార్యస్వామివారు (వీరు, మహావిద్వాన్ తిరునాంగూర్ ఉ.వే. శ్రీమాన్ అణ్ణంగరాచార్యస్వామివారి సోదరులు)** ఆ ప్రతిని ఆధారంగా చేసికొని ఇపుడు మూలంతోపాటు తెలుగు అనువాదంకూడా ఆంధ్రప్రపన్న జనసమ్మోదం కోసం ప్రచురింపబడుతున్నది.

శ్రీమద్వరవరమునుల శిష్యులైన ఎఱుమ్బియప్పా సకలశాస్త్రవిద్వాంసులు. సరసకవితా రచనాధురీణులు. వీరు చోళసింహపురానికి సమీపంలోని **"ఎఱుమ్బి"** అనే గ్రామంలో నివసించేవారు. వీరు ఒక పర్యాయం శ్రీరంగనాథుని సేవించాలనే ఉద్దేశ్యంతో శ్రీరంగానికి వచ్చి, తమ ఆప్తబంధువులైన కోయిల్ కందాడై అణ్ణన్ ఇంటిలో బసచేశారు. అంతకుముందే శ్రీవరవరమునుల కీర్తిప్రతిష్ఠలను ఆలకించినందువల్ల, వారిని సేవించాలనే ఉద్దేశ్యంతో ఎఱుమ్బియప్పా వరవరమునుల మఠానికి విచ్చేశారు. మణవాళమహామునులు అపుడు వారిని తమ మఠంలో భుజించమని అడిగారు. కాని, ఎఱుమ్బియప్పా యత్యన్నాన్ని భుజించరాదనే సామాన్యశాస్త్రాన్ని దృష్టిలో పెట్టుకొని, మఠంలో భుజించకుండా వెళ్ళి, కందాడై అణ్ణన్ ఇంటిలో భుజించి తమ ఊరికి తిరిగి వెళ్ళారు. తాము నిత్యం ఆరాధించే శ్రీరామచంద్రుని ఆలయకవాటాలను ఆరాధనకోసం తెరవాని ప్రయత్నించగా అవి తెరుచుకోలేదు. అపుడు ఎఱుమ్బియప్పా చాలా ఖిన్నులయ్యారు. ఆనాడు భగవదారాధనను చేయలేనందువల్ల భుజించకుండానే ఉండిపోయారు. ఆనాటి రాత్రి ఎఱుమ్బియప్పాకు కలలో వారి అర్చామూర్తి శ్రీరామచంద్రుడు దర్శన మిచ్చి, శ్రీవరవరమునులు సాక్షాత్తు ఆదిశేషుల అవతారమని, వారి విషయంలో ఎఱుమ్బియప్పా చేసిన అపచారానికి క్షమను ప్రార్థిస్తే తప్ప తాను

వారినుండి ఆరాధనను స్వీకరించబోనని అన్నాడు. ఎఱుమ్బియప్పా తక్షణమే బయలుదేరి శ్రీరంగాన్ని చేరి, వరవరమునుల పాదాలపై వాలి, క్షమను ప్రార్థించారు. వారిని ఆశ్రయించి, ఆనాటినుండి వారికి అంతరంగశిష్యులయ్యారు. **"ఎఱుమ్బియప్పా, (ఎమ్బెరుమానారుక్కు) వడుకనమ్బియైప్పోలే తేవుమ*ర్*ర్*ఱ*ఱియాతే జీయరుక్కు అత్యంత మభిమతరాయిరుప్పర్"** అనే యతీంద్రప్రవణప్రభావమనే చరిత్ర గ్రంథంలోని సూక్తి వీరికి శ్రీవరవరమునులపట్ల గల ప్రావణ్యాతిశయాన్ని తెలుపుతున్నది.

ఆచార్యులైన వరవరమునులనే పరదైవంగా భావించే ఎఱుమ్బియప్పా వారి విషయంలో **పూర్వదినచర్య, ఉత్తరదినచర్య, వరవరమునిశతకమ్, వరవరమునిచంపువు** వంటి పలు కృతులను రచించారు. శ్రీరామానుజులే చరమగురువు అనే అంశాన్ని నిరూపించే ప్రకృతగ్రంథం వీరి ఇంకొక అద్భుతకృతి. **విలక్షణమోక్షాధికారనిర్ణయమ్, చరమోపాయతాత్పర్యం** అనే గ్రంథాలనుకూడా వీరు రచించారు. వీరి రచనలోని మాధుర్యాన్ని **"శఠరిపు రేక ఏవ కమలాపతిదివ్యకవిః మధురకవి ర్యథా చ శఠజన్మునిముఖ్యకవిః, యతికులపుంగవస్య భువి రంగసుధాకవిరాట్ వరవరయోగినో వరదరాజకవి శ్చ తథా"** అనే శ్లోకం తెలుపుతున్నది. వీరి శైలి వైదర్భీరీతిలో, చిన్న చిన్న పదాలతో, గంభీరార్థాలతో ప్రకాశిస్తుంది. వీరు నివసించిన ఎఱుమ్బిగ్రామాన్ని **"వడ తిరువరఙ్గమ్"** అని, అచటి కోనేరును **"వడ తిరుక్కావేరి"** అని శ్రీవరవరమునులు పేరు పెట్టడం వీరిపట్ల శ్రీవరవరమునులకుండే ఆదరాతిశయాన్ని వ్యక్తం చేస్తున్నది.

చరమగురునిర్ణయమనే ఈ లఘుకృతి **"ఆచార్యర్‌కళ్ అరుళిచ్చెయ్‌త పట్టోలై"** అనే తాళపత్రగ్రంథప్రతినుండి వెలికితీయబడింది. **"ఇన్ద శఙ్కాపరిహారఙ్గళెల్లామ్ చరమోపాయసంగ్రహత్తిలే పరక్క చ్చొల్లుకైయాలే ఇఙ్గు వివరిక్కవిలై"** అనే వాక్యాన్నిబట్టి ఎఱుమ్బియప్పా చరమోపాయసంగ్రహమనే ఇంకొక గ్రంథాన్ని రచించినట్లు, అదికూడా భగవద్రామానుజుల చరమోపాయత్వాన్నిగూర్చి రచింపబడినట్లు తెలియవచ్చు. తిరునాఙ్గూర్ వైకున్ఠవిణ్ణగరమ్ ప్రతివాదిభయంకరమ్‌వారి తిరుమాళిగలోని తాళపత్ర గ్రంథాలలో ఈ చరమగురునిర్ణయం లభించిందని **శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామివారు** తెలిపారు. ఈ గ్రంథంలో ప్రమాణాలుగా ఉదాహరింపబడ్డ పూర్వాచార్యుల తిరునామాలు, గ్రంథాలు ఈవిధంగా ఉన్నాయి. సోమాశియాణ్డాన్ (రచించిన గురుగుణవివరణం, గురుగుణావళి), వడుకనంబి, వాదికేసరి అ*ళ*కియమణవాళచ్చీయర్, నంజీయర్, కణియనూర్ శిఱియాచ్చాన్, నలన్తిక*ళ్* నారాయణదాసర్ (గురుప్రభావదీపిక), జీయర్, (అభియుక్తులు.)

శ్రీమద్వరవరమునులను వరదైవంగా ఆరాధించే ఎఱుమ్బియప్పా భగవద్రామానుజులే చరమగురువు అని నిర్ణయించే ఈ కృతిని వ్రాయడంలో ఉద్దేశ్యం ఏమైవుంటుంది? కాని అని ప్రశ్నించుకుంటే సమాధానం సుస్పష్టంగా వ్యక్తమౌతుంది. శ్రీవరవరమునులు యతీంద్రప్రవణులు. వారి మనస్సుకు నచ్చిన కైంకర్యం చేయడమే గదా ఎఱుమ్బియప్పాకు స్వరూపానురూపం. అందువల్ల శ్రీరామానుజులే చరమగురువు అని నిర్ధారించే ఈ గ్రంథాన్ని రచించడం ద్వారా ఒక వాస్తవాన్ని వ్యక్తంచేయడమే కాకుండా, తమ ఆచార్యులైన శ్రీవరవరమునులకు ఆనందాన్ని కలిగించే కైంకర్యాన్ని ఎఱుమ్బియప్పా చేసుకొన్నవారయ్యారు.

ఇక, ఈగ్రంథప్రచురణనుగూర్చి విన్నపించవలసిన అంశాలు రెండు మూడు ఉన్నాయి. ఈ సద్గ్రంథముద్రణకు కావలసిన ఆర్థికసాహాయ్యాన్ని అందించడానికి ముందుకు వచ్చినవారు అమెరికావాస్తవ్యులు **శ్రీమాన్ వేదాల రంగనాథ్, శ్రీమతి కృష్ణకుమారి** దంపతులు. వీరు ఇంతఃపూర్వమే ఎన్నో గ్రంథాల ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఔదార్యాన్ని, సౌజన్యాన్ని కలవారు. వీరిద్దరిని మనఃపూర్వకంగా అభినందిస్తూ, వీరిద్వారా ఇంకా మఱిన్ని సాంప్రదాయిక గ్రంథాల ముద్రణ జరగాలని కోరుకొంటున్నాను. వీరిరువురిని ఈ విషయంలో ప్రోత్సహించిన **శ్రీమాన్ వేదాల శ్రీరామాచార్యస్వామి**వారికి (విశాఖ) కృతజ్ఞతాపూర్వకంగా ప్రణామాలను సమర్పించు కొంటున్నాను. ఈగ్రంథముద్రణ **శ్రీమాన్ శ్రీరామాచార్యస్వామి, శ్రీమాన్‌రంగనాథ్‌గార్ల** పితామహులు, **కీర్తిమూర్తులు ఉ.వే. శ్రీమాన్ వేదాల తిరువెంగళాచార్యస్వామివారు,** మాతామహులు, పరమపదవాసులు, **ఉ.వే.శ్రీమాన్ తట్టా వేణుగోపాలాచార్యస్వామివారు,** తల్లిదండ్రులు **శ్రీమతి వీరరాఘవమ్మగారు, శ్రీమాన్ వేదాల కోనమాచార్య స్వామివార్ల** పవిత్ర సంస్మృత్యర్థం చేయబడడం చాలా ఆనందావహం. **శ్రీమాన్ శ్రీరామాచార్యులవారి** దాసుడు పితామహపాదులను సేవించలేదు గాని, పితృపాదులు **శ్రీమాన్ వేదాల కోనమాచార్యస్వామి వారిని** సాక్షాత్తుగా సేవించుకొనే భాగ్యం కల్గింది. నా చిన్నతనంలో నరసాపురం శ్రీఉడైయవర్ ఉత్సవాలలోని ఇయల్ గోష్ఠిలో వారు అన్వయిస్తూ సుశ్రావ్యంగా దివ్యప్రబంధానుసంధానాన్ని చేసే దృశ్యం ఇప్పటికీ దాసుని కన్నులకు కట్టినట్లు సాక్షాత్కరిస్తుంది. దాసుని పితామహులు **మహావిద్వాన్ ఈయుణ్ణి శేషశింగరాచార్య స్వామివారు, శ్రీమాన్ గుదిమెళ్ళ వేంకట నరసింహాచార్య స్వామివారు (మేజిస్ట్రేట్‌గారు), శ్రీమాన్ కోనమాచార్యస్వామివారు, శ్రీమాన్ డాక్టర్ అప్పలాచార్య స్వామివారు, ముడుంబై సత్యనారాయణాచార్యస్వామివారు, దాసుని పితృపాదులు– ఉ.వే. శ్రీమాన్ రంగాచార్య స్వామివారు–** వీరంతా కలిపి దివ్యప్రబంధ సేవను చేసే ఆ కమనీయదృశ్యం

మఱువలేనిది. ఇటువంటి సంప్రదాయశ్రద్ధను, అత్యుత్తమ సంస్కారాన్ని కల్గిన కుటుంబంలో జన్మించిన **శ్రీమాన్ రంగనాథ్‌గారు** తమ పితామహ– మాతామహ పాదుల స్మృతిగా ఈ గ్రంథాన్ని ప్రకాశింపజేయడంలోగాని, వీరిని **శ్రీమాన్ శ్రీరామాచార్య స్వామివారు** ప్రోద్బలం చేయడంలోగాని ఆశ్చర్యం ఏమున్నది? **శ్రీమాన్ తట్టా వేణుగోపాలాచార్యస్వామివారు** మచిలీపట్నంలోని హిందూ కాలేజీకి చెందిన హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా లౌకికజీవనాన్ని సాగించినా, వేఱొకవైపు శ్రీవైష్ణవ సంప్రదాయ నియమబద్ధంగా జీవితాన్ని గడపిన మహనీయులు. వీరికి ఆళ్వార్లపట్ల, శ్రీరామానుజుల పట్లగల భక్తిశ్రద్ధలనుగూర్చి విన్నప్పుడు చాలా విస్మయం కల్గుతుంది. ఈ మహానుభావుల స్మృతిగా ప్రచురించే ఈ గ్రంథానికి దాసుడు అనువక్తకావడం నా భాగ్యవిశేషంగా తలుస్తున్నాను. ఈ ఏడు విశాఖమహానగరంలో కళాభారతి ఆడిటోరియంలో జరుగబోయే భగవద్రామానుజుల అవతారోత్సవాలలో ఈ గ్రంథాన్ని తమ శ్రీహస్తాలద్వారా ఆవిష్కరించ డానికి అంగీకరించిన పరమోదారులు, **శ్రీమత్ ఉపనిషత్ సిద్ధాంత పీఠవ్యవస్థాపకులు పరమహంసపరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగరామానుజ జీయర్ స్వామివారి** సన్నిధిలో **"తలైయల్లాల్ కైమ్మాఱు ఇలేన్"** అనే రీతిలో కార్తజ్ఞ్యపురస్సరంగా ప్రణమిల్లు తున్నాను. ఈ గ్రంథానువాద ప్రయత్నంలో, మార్గదర్శనాన్ని చేసి, మంగళాశాసనాలను అనుగ్రహించిన పితృపాదులు, **న్యాయవేదాంతవిద్వాన్, ఉ.వే. శ్రీమాన్ ఈయుణ్ణి రంగాచార్యస్వామివారి** సన్నిధిలో ప్రణామసమర్పణను చేసికొంటున్నాను. శ్రీ జీయర్ స్వామివారి మంగళాశాసనాలను పొందడంలో పురుషకారాన్ని చేసిన **మిత్రమణి ఉ.వే. శ్రీమాన్ జి.జి.వి.ఆర్. రామానుజాచార్య స్వామివారి** సన్నిధిలో, **శ్రీమాన్ నరసింహాచార్య స్వామివారి సన్నిధిలో** ధన్యవాదాలను సమర్పించుకుంటున్నాను. తమిళలిపిలో ముద్రింపబడ్డ ఈ గ్రంథాన్ని ముద్రించడానికి అనుమతించిన **శ్రీవైష్ణవసింహ ఉ.వే. శ్రీమాన్ యస్.కృష్ణస్వామిఅయ్యంగార్‌స్వామివారి** సన్నిధిలో హృదయపూర్వకమైన కృతజ్ఞతలు అర్పించుకొంటున్నాను. గ్రంథాన్ని డి.టి.పి. చేయడంలో సహాయపడిన **కుమారి ప్రశాంతి, శ్రీమతి జయలక్ష్మి, శ్రీచంద్రశేఖర్‌గార్లకు,** సకాలంలో ముద్రణను చేసిన **శ్రీహర్షవర్ధన్‌గారికి** నమోవాకాలు. నా అజ్ఞాన ప్రమాదాలవల్ల అనువాదంలో దొర్లిన దోషాలను సహించవలసినదిగా దోషజ్ఞులైన సహృదయ పాఠకులను వేడుతున్నాను. స్వస్తి.

ఇట్లు

భాగవతవిధేయుడు

తిరుపతి

2-4-2010

ఈ.ఏ.శింగరాచార్యులు

శ్రీమతే రామానుజాయ నమః

దేవరాజగురు (ఎఱుమ్బియప్పా) అరుళిచ్చెయ్‌ద

చరమగురునిర్ణయమ్

చరమగురునిర్ణయం సమతనుత య స్స్వయం
పరమపురుషస్య సత్పదకమలభక్తితః ।
యతివరపదాంబుజప్రవణమనసం శుభం
వరదగురు మన్వహం వరగుణనిధిం భజే ॥

"గుశబ్ద స్త్వంధకార స్స్యాత్ రుశబ్ద స్తన్నిరోధకః, అంధకారనిరోధిత్వాత్ గురురిత్యభిధీయతే" (ప్రపన్నామృతమ్) ఎన్ను గుశబ్దమ్ అంధకారవాచియాయ్,

---

ఎఱుమ్బియప్పా (దేవరాజగురు) అనుగ్రహించిన

చరమగురునిర్ణయము

(అనువాదం)

చరమగురునిర్ణయాఖ్యాం సుకృతిం శ్రీదేవరాజగురుణోక్తామ్ ।
అనువక్తి శింగరార్యః సహృదయహృదయప్రమోదాయ ॥

చరమగురునిర్ణయం సమనుత య స్స్వయం
పరమపురుషస్య సత్పదకమలభక్తితః ।
యతిపరపదాంబుజప్రవణమనసం శుభం
వరదగురు మన్వహం వరగుణనిధిం భజే ॥

(ఏ వరదగురువులు అనబడే ఎఱుమ్బియప్పా స్వయంగా పరమపురుషుని శ్రీచరణకమలలాలో తమకు గల భక్తివల్ల చరమగురునిర్ణయమనే గ్రంథాన్ని రచించారో, శ్రీరామానుజుల పదాంబుజాలలో ప్రావణ్యాన్ని కల మనస్సును కల్గినవారు, మంగళకరులు, గొప్ప కల్యాణ గుణాలకు నిధి అయిన ఆ ఎఱుమ్బియప్పాను ప్రతిదినం సేవిస్తున్నాను)

రుశబ్దమానదు అంధకారనివర్తక వాచియాయ్, ఆక గురుశబ్దమ్ అంధకారనివర్తక నాన ఆచార్యనై చ్చొల్లుకిఱదు. అంధకారమావదు– సంసారియాన ఇచ్చేతననుక్కు కృత్యాకృత్యజ్ఞళ్ ఇన్నదు, ఉద్దేశ్యానుద్దేశ్యజ్ఞళ్ ఇన్నదు, ఉపాదేయానుపాదేయజ్ఞళ్ ఇన్నదు ఎన్ఱ ప్రాప్తాప్రాప్తవివేకమ్ పణ్ణి అకృత్యానుద్దేశ్యానుపాదేయజ్ఞళై క్కుఱిత్తు, కృత్యోద్దేశ్యోపాయజ్ఞళై అనుష్ఠిత్తు విరుమ్బిక్కొణ్డు స్వరూపానుగుణమాక వర్ధిక్కుమ్ పడియాన నిష్ఠైయై అఱియ వొట్టామల్, మాంసదృష్టివిహీనత్వమ్ పదార్థదర్శనాక్షమత్వత్తైప్పణ్ణుమాపోలే, ఒరు పోకియాన ఇరుట్టియై ప్పణ్ణక్కడవదాన అజ్ఞానవిశేషమిదే. ఇత్తై నివర్తిప్పిక్కైయావదు – ప్రకృతిసంబంధత్తినుడైయ హేయతైయైయుమ్, ప్రకృతేః పరనాన ఆత్మస్వరూపత్తినుడైయ ఉద్దేశ్యతైయుమ్, చిదచిత్స్వరూప నిర్వాహకనాన ఈశ్వరనుడైయ ఉపాదేయతమత్వత్తైయుమ్, ప్రమాణముఖత్తాలే ఉళ్ళపడి యుణర్‌త్తి నివర్తిప్పిక్కై. ఇప్పడిప్పట్ట ఇచ్చేతననుడైయ అజ్ఞానత్తై నివర్తిప్పిక్కుమవనుక్కాయ్‌త్తు గురుశబ్దవాచ్యత్వ ముళ్ళదు.

గుశబ్ద స్త్వంధకార స్స్యాత్ రుశబ్ద స్తన్నిరోధకః ।
అంధకారనిరోధిత్వాత్ గురు రిత్యభిధీయతే ॥

(గు అనే పదం అంధకారాన్ని తెలుపుతుంది, రు అనే పదం ఆ చీకటిని తొలగించడాన్ని తెలుపుతుంది. అజ్ఞానమనే అంధకారాన్ని నిరోధించడంవల్ల గురువు అని చెప్పబడుతున్నాడు.) అనే రీతిలో రుశబ్దం అంధకారవాచి, రుశబ్దం అంధకారాన్ని నివర్తింపచేసేది అని తెలుపుతుంది. కనుక గురుశబ్దం అంధకారాన్ని లేకుండా చేసే ఆచార్యుని తెలుపుతుంది. (ఇక్కడ) అంధకారం అంటే – సంసారి అయిన ఈ జీవునకు చేయదగిన పనులు, చేయదగని పనులు ఇవి, ఉద్దేశ్యాలు, అనుద్దేశ్యాలు (చేయాలని ఉద్దేశించదగినవి, ఉద్దేశించదగనివి) ఇవి, పొందదగినవి ఇవి, పొందతగనివి ఇవి – అని తగినవి, తగనివి అయినవానిని విభజించి తెలిపి, అకృత్యాలను, అనుద్దేశ్యాలను, అనుపాదేయాలను విడచి, కృత్యాలను, ఉద్దేశ్యాలను ఉపాదేయాలను అనుష్ఠించి, ఆదరించి, స్వరూపానురూపంగా వర్ధిల్లే రీతిలోని నిష్ఠను తెలియనీయకుండా, కన్నులు లేనితనం లోకంలోని వస్తువులను చూడలేకుండా చేసేటట్లే, నిరంతరమైన (మానసికమైన) చీకటిని కల్గించగల అజ్ఞానవిశేషంకదా! దీనిని పోగొట్టడం అంటే – ప్రకృతిసంబంధం యొక్క హేయతను, ప్రకృతికంటే వేఱయిన ఆత్మస్వరూపంయొక్క ఉద్దేశ్యతను, చిత్తును అచిత్తును నిర్వహించే ఈశ్వరుని ఉపాదేయతమత్వాన్ని ప్రమాణపురస్సరంగా యథాతథంగా తెలిపి, ఆ అజ్ఞానాన్ని పొగొట్టడం. ఇటువంటి, ఈ చేతనుని అజ్ఞానాన్ని నివర్తింపచేసేవాడు గురువు అని అనదగినవాడవుతున్నాడు.

అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా।
చక్షు రున్మీలితం యేన తస్మై సద్గురవే నమః ॥

ఎన్నక్కడవదిఱే. అజ్ఞాననివర్తకనాన ఆచార్యునైయన్టి సంసారనివృత్తిక్కు వేఱు భిషక్కిలై. "ఔషధ్యం పరమం మన్యే గురో రజ్ఞానవారకాత్" ఎన్టిఱే పరాశరభగవాన్ శొల్లివైత్తదు. ఇప్పడిప్పట్ట గురువాకిఱాన్ సర్వలక్షణసంపన్నునాయ్‌త్తిరుప్పదు. చిదచిదీశ్వరతత్త్వత్రయత్తైయుమ్ ఉళ్ళపడి ప్రదిపాదిక్కవల్లనాన వేదాంతజ్ఞాన పూర్తియై యుడైయనా యిరుక్కవేణుమ్. వేదాంతజ్ఞానముడైయనాయిరున్దానే యాకిలుమ్ తత్ప్రతిపాద్యమాన భగవద్విషయత్తిల్ ప్రవణనాయిల్లావిడిల్ అనర్థావహమాయ్ తలైక్కట్టుమ్. అప్పడియాకామైక్కు వేదాంతప్రతిపాద్యనాన ఎమ్బెరుమానిడత్తిల్ నిరవధికభక్తియుక్త నాకవేణుమ్. భక్తియుణ్డాకిలుమ్ ప్రయోజన మిల్లైయిఱే, ఏతత్ జ్ఞానభక్తియుక్తరాన తదీయరిడత్తిల్ ద్వేషమ్ నడైయాడుమాకిల్. ఆకైయాల్ జ్ఞానాధికగుణపూర్ణరాన సజ్జనవిషయత్తిల్ ద్వేషరహితనాయ్, పరసమృద్ధ్యైక ప్రయోజననాయ్ యిరుక్కవేణుమ్. ఇన్ద గుణఙ్గళుణ్డాయిరుక్కచ్చెయ్‌దే

అజ్ఞానతమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా ।
చక్షు రున్మీలితం యేన తస్మై సద్గురవే నమః ॥

(అజ్ఞానమనే చీకటివల్ల అంధుడైనవాని నేత్రం జ్ఞానమనే కాటుకపుల్లతో ఎవరిచే తెఱువబడిందో, ఆ సద్గురువుకు ననమస్కారం) అని చెప్పబడుతున్నదికదా. అజ్ఞానాన్ని నివర్తింపజేసే ఆచార్యుడుతప్ప సంసారాన్ని పోగొట్టడానికి వేఱు వైద్యుడు లేడు. **"ఔషధ్యం పరమం మన్యే గురో రజ్ఞానవారకాత్"** (అజ్ఞానమనే వ్యాధిని పోగోట్టడంవల్ల ఆచార్యుని గొప్ప మందుగా భావిస్తున్నాను) అని పరాశరభగవానుడు పలికాడు కదా! ఇటువంటి గురువు సర్వలక్షణసంపన్నుడై ఉండాలి. చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు – అనే మూడు తత్త్వాలను యథాతథంగా ప్రతిపాదించగల వేదాంతజ్ఞానపూర్తి కలవాడై (అతడు) ఉండాలి. వేదాంతజ్ఞానాన్ని కలవాడే అయినా, ఆ వేదాంతాలలో ప్రతిపాదింపబడ్డ భగవద్విషయంలో ఆదరం కలవాడై లేకపోతే అనర్థాన్ని కల్గించేదిగా (అజ్ఞానం) పరిణమిస్తుంది. ఆవిధంగా కాకుండా ఉండడం కోసం, వేదాంతాలలో ప్రతిపాదింపబడే భగవానునిపట్ల నిరవధికమైన భక్తిని కలవాడై ఉండాలి. భక్తి ఉన్నా, ప్రయోజనం లేదు కదా – ఈ జ్ఞానాన్ని, భక్తిని కల భగవద్భక్తుల విషయంలో ద్వేషమే కనుక ఉంటే. అందువల్ల జ్ఞానాధికుడు, సద్గుణపూర్ణుడైన సజ్జనుని విషయంలో ద్వేషం లేనివాడై, ఇతరుల సమృద్ధిని ఒక్కటిని మాత్రమే ప్రయోజనంగా కలవాడై ఉండాలి. ఈ గుణాలున్నా,

"మంత్రాణాం పరమో మంత్రః" (నారదీయకల్పమ్ – అష్టాక్షరబ్రహ్మవిద్య-1-11) ఎన్గిఱపడియే భగవన్మంత్రమాన ఎల్లావన్‌ఱిలుమ్ ఉత్కృష్టమంత్రమాయ్ స్వరూపోపాయ పురుషార్థఙ్గళై ఉళ్ళపడి ప్రతిపాదిక్కవన్‌ఱాన తిరుమంత్రత్తై ఉళ్ళపడి అఱిన్దు తన్నిష్ఠనాయిరుక్కవేణుమ్. మంత్రజ్ఞానముణ్డాయిరున్దదే యాకిలుమ్ తత్ప్రావణ్య మిల్లైయేయాకిల్ జ్ఞాతమాన అర్థమ్ నెఞ్జిల్ తేఙ్గాదిఱే. ఆకైయాలే మంత్రవిషయత్తిల్ జ్ఞానభక్తికళుముణ్డాకవే, అమ్మంత్రానుసంధానమ్ ఇవన్ పక్కల్ ఉణ్డో? ఇల్లైయో? ఎన్ఱు సంశయిక్కుమ్బుడియా యిరామల్, "తేనుమ్ పాలుమ్ అముదమాయ తిరుమాల్ తిరునామమ్" (పెరియతిరు-6-10-6) ఎన్గిఱపడియే నిరవధికభోగ్యమా యిరుక్కవేణుమ్. ఇవై యిత్తనైయు ముణ్డాయిరున్దామ్ శుద్ధి యిల్లావిడిల్ కార్యకరమాకాదిఱే. శుద్ధి యాకిఱదు- స్వయంప్రయోజనమాన తిరుమంత్రత్తై ప్రయోజనాంతరత్తై క్కణిశిత్తు అస్త్రావ్రత్రఙ్గళిలే వినియోగిక్కైయాకిఱ కున్‌ఱ మన్‌ఱిరుక్కై. మన్‌ఱప్పడి మృద్వారికళాలుణ్డాన శుద్ధి శుద్ధి యన్ఱు. అర్థశుద్ధియే శుద్ధి. "యోఽర్థే శుచిః న హి శుచిః స హి మృద్వారి శుచిః శుచిః" (మనుస్మృతి-5-106) ఎన్టిఱే ప్రమాణమ్. ఆకైయాల్ ఇప్పడిప్పట్ట శుద్ధియై యుడైయవనాయిరుక్కవేణుమ్.

"మంత్రాణాం పరమో మంత్రః" (మంత్రాలు అన్నిటిలోను గొప్ప మంత్రం) అనే రీతిలో భగవన్మంత్రాలు అన్నింటిలోను గొప్పమంత్రమై, స్వరూప – ఉపాయ – పురుషార్థాలను యథాతథంగా ప్రతిపాదించగల్గిన తిరుమంత్రాన్ని యథాతథంగా తెలిసికొని, దానిలో నిష్ఠను కలవాడై ఉండాలి. తిరుమంత్రజ్ఞానం ఉన్నా అందులో ఆదరం లేకపోతే తెలిసిన అర్థం మనస్సులో తేటపడదుకదా! అందువల్ల మంత్రం విషయంలో జ్ఞానాన్ని, భక్తిని కల్గి ఉన్నట్లే, ఆ మంత్రానుసంధానం ఇతని విషయంలో ఉన్నదా? లేదా? అని సందేహించేటట్లుగా ఉండకుండా, **"తేనుమ్ పాలుమ్ అముదమాయ తిరుమాల్ తిరునామమ్"** (తేనె, పాలు, అమృతంవంటి శ్రియఃపతి తిరునామం) అనేటట్లుగా నిరవధికభోగ్యంగా ఉండాలి. ఇవి అన్నీ ఉన్నా, మనఃశుద్ధి లేకపోతే కార్యకరం కాదుకదా! శుద్ధి అంటే- స్వయంప్రయోజనం అయిన తిరుమంత్రాన్ని అన్యప్రయోజనాలకోసం తగని వాటిలో వినియోగించడం – అనే దోషాన్ని కల్గి ఉండకపోవడం. మిగిలిన రీతులలో మన్నుతో, నీటితో కలిగే శుద్ధి శుద్ధి కాబోదు. అర్థంలోని శుద్ధిమాత్రమే శుద్ధి. **"యోఽర్థే శుచిః స హి శుచిః న హి మృద్వారి శుచిః శుచిః"** (ధనం విషయంలో పవిత్రతమాత్రమే పవిత్రత. మృత్తువల్ల, నీటివల్ల కలిగే పవిత్రత పవిత్రత కాదు) అని కదా ప్రమాణం. అందువల్ల ఇటువంటి శుద్ధిని కలవాడై ఉండాలి.

"మంత్రే తద్దేవతాయాం చ తథా మంత్రప్రదే గురౌ ।
త్రిషు భక్తి స్సదా కార్యా సా హి ప్రథమసాధనమ్ ॥" (విష్ణుతత్త్వమ్)
ఎన్నక్కడవదితే.

ఇప్పడి కీఴ్ుక్తమాన అర్థజ్ఞళై ఒరువన్ ఉపదేశిక్క అతీన్ను తన్నిష్ఠ నాయిరున్దానేయాకిలుమ్, ప్రమాణజ్ఞానపురస్సరమాకావిడిల్, అదుక్కు స్థైర్యసిద్ధి పిఱవాదాకైయాలే, తత్సిద్ధ్యర్థమాక వేదోపబృంహళజ్ఞళాయ్, తత్త్వత్రయ స్వరూపస్వభావ గురులక్షణయాథార్థ్యప్రతిపాదనపరజ్ఞళాన శ్రీవిష్ణుపురాణాదికళై విశేషిత్తు ఉళ్ళపడి అతీన్దిరుక్కవేణుమ్, ఆక, ఇప్పడి సర్వప్రకారత్తాలుమ్ లక్షణపూర్తియై యుడైయనాయిరుక్కుమవనైయాయ్త్తు గురు ఎన్ఱ శొల్లలావదు. ఇప్పడియితే ప్రమాణమ్ శొల్లుకిఱదు.

"ఆచార్యో వేదసంపన్నో విష్ణుభక్తో విమత్సరః, మంత్రజ్ఞో మంత్రభక్త శ్చ సదా మంత్రాశ్రయ శ్శుచిః, గురుభక్తిసమాయుక్తః పురాణజ్ఞో విశేషతః, ఏవం

"మంత్రే తద్దేవతాయాం చ తథా మంత్రప్రదే గురౌ, త్రిషు భక్తిః సదా కార్యా సా హి ప్రథమసాధనమ్" (విష్ణుతత్త్వమ్) (మంత్రంవిషయంలో, ఆ మంత్రాధిదేవత విషయంలోను, అదేవిధంగా ఆ మంత్రాన్ని అనుగ్రహించిన ఆచార్యుని విషయంలో – ఈ మూడింటిలోను దేనిని విడవకుండా అన్నిటిలోను ఎల్లప్పుడు భక్తిని కల్గి ఉండాలి. ఆ భక్తి మాత్రమే భగవత్ప్రాప్తికి మొట్టమొదటి సాధనం కాగలదు) అని చెప్పబడుతున్నది కదా!

ఈ విధంగా పూర్వం చెప్పబడ్డ అర్థాలను ఒక ఆచార్యుడు ఉపదేశించగా తెలిసికొని, వాటిలోని నిష్ఠను కలవాడై ఉన్నా, ఆ అర్థాలు ప్రమాణజ్ఞానపురస్సరం కాకపోతే, వాటిలో స్థైర్యసిద్ధి కలుగదు. కనుక, దాని సిద్ధికోసం వేదోపబృంహణాలై, తత్త్వత్రయ స్వరూపస్వభావాల యొక్క, గురువు లక్షణాలయొక్క యాథాత్మ్యాన్ని ప్రతిపాదించడంలో ప్రాధాన్యాన్ని కల్గినవైన శ్రీవిష్ణుపురాణాదులను విశేషంగా తెలిసికొని ఉండాలి. అందువల్ల, ఈ విధంగా అన్ని రీతులలోను లక్షణపూర్తికలవాడై ఉండేవానినే గురువు అని చెప్పవచ్చు. ఈ రీతిలోనేకదా ప్రమాణాలు తెలుపుతున్నాయి.

"ఆచార్యో వేదసంపన్నో విష్ణుభక్తో విమత్సరః, మంత్రజ్ఞో మంత్రభక్తశ్చ సదా మంత్రాశ్రయ శ్శుచిః, గురుభక్తిసమాయుక్తః పురాణజ్ఞో విశేషతః, ఏవం లక్షణసంపన్నో గురు రిత్యభిధీయతే" (ఆచార్యుడనేవాడు – వేదాధ్యయనాన్ని చేసినవాడై, విష్ణుభక్తుడై (అసూయను) మాత్సర్యాన్ని లేనివాడై, మంత్రాన్ని తెలిసినవాడై, మంత్రంలో భక్తిని కలవాడై,

లక్షణసంపన్నో గురు రిత్యభిధీయతే" (ద్వయోపనిషత్తు) ఎన్నక్కడవదితే. ఇన్నముమ్ గురులక్షణజ్ఞళ్ అనేక ముణ్డు.

ఇప్పడి సర్వలక్షణసంపన్నమాన గురుత్వమ్ సార్వత్రికమాక క్కాణామైయాలే ఒరు వ్యక్తియిలే విశేషనిష్ఠ మాక్కి, నిర్ణయిక్కవేణుమిఱే. అదు శెయ్యుమిడత్తిల్ "అస్మద్గురు" ఎన్ఱ తొడఙ్గి, "ఆభగవత్తః" (రహస్యామ్నాయబ్రాహ్మణమ్) ఎన్ఱిఱుపడియే ఎమ్బెరుమానళవుమ్ శెల్ల ఇవర్కళుడైయ స్వభావజ్ఞళై ఉళ్ళపడి అతీన్ను నిర్ణయిక్కవేణుమ్. ఇప్పడి నిర్ణయిక్కప్పడుకిఱ గురుత్వమ్దాన్ "పరమగురు" ఎన్ఱుమ్, "చరమగురు" ఎన్ఱుమ్ ద్వివిధమా యిరుక్కైయాలే, అదిల్ పరమగురువాన ఎమ్బెరుమానై యొఴియ ఇవ్వరుకుళ్ళ వ్యక్తికళిలే నిర్ణయిక్కవేణుమిఱే. గురుత్వమ్ ఎల్లార్క్కుమ్ అవిశిష్టమాయిక్కచ్చెయ్దే పౌర్యాపర్యవిభాగత్తాలే ప్రథమచరమ మెన్నప్పడుకిఱదు. ఇవర్కళ్ పక్కల్ ఆపేక్షికప్రాథమ్య మొఴియ నైసర్గికప్రాథమ్య

ఎల్లప్పుడు మంత్రాన్ని ఆశ్రయించినవాడై, (ఆ మంత్రాన్ని ఉపయోగించి క్షుద్రఫలాలను సాధించాలనే అభిప్రాయం లేకుండా ఉండడమనే) పవిత్రతను కలవాడై, తన ఆచార్యునిపట్ల భక్తిని కలవాడై, చక్కగా పురాణాలను తెలిసినవాడై ఉండాలి. ఇటువంటి లక్షణాలను కలవాడే గురువు అని చెప్పబడుతున్నాడు) అని చెప్పబడుతున్నదికదా. ఇంతేకాక, గురులక్షణాలు అనేకం ఉన్నాయి.

ఈ విధంగా అన్ని ఆచార్యలక్షణాలతో కూడుకొన్న గురుత్వం అంతట అందఱిలో గోచరించదు. కనుక, ఒక వ్యక్తిలో దానిని విశేషనిష్ఠంగా చేసి, నిర్ణయించాలికదా. ఆ విధంగా నిర్ణయించేటపుడు, **"అస్మద్గురుభ్యో నమః"** అని స్వాచార్యులనుండి ప్రారంభించి (**"శ్రీధరాయనమః"** అని) **"ఆభగవత్తః"** అనే రీతిలో భగవానునివరకు కొనసాగేటట్లు (గమనించినపుడు) వీరి స్వభావాలను యథాతథంగా తెలిసి నిర్ణయించాలి. ఈ విధంగా నిర్ణయింపబడే గురుత్వం **"పరమగురు"** అని, **"చరమగురు"** అని రెండు విధాలుగా ఉన్నందువల్ల, అందులో పరమగురువు అయిన భగవానుని కాకుండా, ఈ వైపు ఉండే వ్యక్తులలో (చరమగురుత్వం) నిర్ణయించాలి. గురుత్వం అనేది అందఱికి సమానం అయినా, ముందు వెనుకల క్రమవిభాగంచేత వారిలో ఒకరు ప్రథమగురువు అని, ఇంకొకరు చరమగురువు అని చెప్పబడుతున్నది. వీరిపట్ల (భగవానుని కంటే అన్యులైనవారిపట్ల) సాపేక్షమైన ప్రాథమ్యమే తప్ప, సహజమైన ప్రాథమ్యం లేదుకదా! ఆ ప్రాథమ్యం భగవానునకు మాత్రమే ఉన్నది – అతడు నిత్యసిద్ధుడు కనుక. ఈవిధంగా

మిల్లైయిత్తే. అదుళ్ళదు ఎమ్బెరుమానుక్కేయాయ్‌త్తు- నిత్యసిద్ధనాకైయాలే. ఇప్పడి ఎల్లార్‌క్కుమ్ చరమగురుత్వమ్ అవిశిష్టమాకిల్, ఏకత్ర విశేషనిష్ఠమాక్క వేణ్డువానెన్? ఎన్నిల్, గురుత్వ మవిశిష్టమాయిరున్దదే యాకిలుమ్, అదు ఇవ్విభూతియిలే నిరర్గళమాక విలై శెల్లవేణుమ్. అప్పడి విలైశెల్లుకిఱ గురుత్వమ్ సార్వత్రిక మాకమాట్టాదు. ఆకైయాల్ వ్యక్తినిష్ఠమాయే కొళ్ళవేణుమిత్తే. అదుకొళ్ళుమ్ ప్రకారమ్ ఎఙ్గనే? ఎన్నిల్,

"పురా మంత్రద్వయం బ్రహ్మన్ విష్ణులోకే మహాపురే, తస్మిన్నంతఃపురే లక్ష్మ్యా మయా దత్తం సనాతనమ్" ఎన్గిఱపడియే పెరియపిరాట్టియార్ ఎమ్బెరుమాన్ పక్కలిలే మంత్రరత్నమాన ద్వయత్తై ప్పెఱ్ఱు, శిష్యస్థానీయరాన సేనైముదలియారుక్కు ఉపదేశిత్తు, అవ్వళవిలే అవళుడైయ గురుత్వమ్ విలై చ్చెన్ఱదిత్తనై పోక్కి సార్వత్రికమాక ప్పెఱ్ఱదిలై. **"లక్ష్మ్యా దత్తం స్వయం సమ్యక్ సేనేశోఽపి తదాదరాత్, పరాంకుశాయ ప్రాయచ్ఛత్ మంత్రార్థం చ మహత్తరమ్"** ఎన్గిఱపడియే

అందఱికి చరమగురుత్వం సమానం అయితే, ఎవరిలో ఒకరిలో దానిని విశేషంగా నిర్ణయించడం ఎందుకు? అని అంటే, గురుత్వం సాధారణమైనదే అయినా, అది ఈ విభూతిలో నిరంతరంగా విలువ కల్గినదై ఉండాలి. ఆ విధంగా ఉండే గురుత్వం సార్వత్రికం (అందరిలోను ఉండేది) కాదు. కనుక ఆ చరమగురుత్వాన్ని ఎవరిలోను ఒకరిలో ఉన్నదని గ్రహించాలి కదా! ఆవిధంగా గ్రహించే తీరు ఏది? అని అంటే -

"పురా మంత్రద్వయం బ్రహ్మన్ విష్ణులోకే మహాపురే, తస్మిన్నంతఃపురే లక్ష్మ్యా మయా దత్తం సనాతనమ్" (బ్రాహ్మణా ! పూర్వకాలంలో విష్ణులోకంలో గొప్ప పురంలో ఉండే అంతఃపురంలో సనాతనం అయిన ద్వయమంత్రం లక్ష్మీదేవికి నాచే ఉపదేశింప బడింది) అనే రీతిలో లక్ష్మీదేవి భగవానునివద్ద మంత్రరత్న మనబడే ద్వయాన్ని పొంది, తనకు శిష్యస్థానీయులైన సేనైముదలియార్‌కు (విష్వక్సేనులకు) ఉపదేశించినందువల్ల, అంతమాత్రంతో ఆమె గురుత్వం విలువ కల్గినది అయినదితప్ప, సార్వత్రికం కాలేదు. **"లక్ష్మ్యా దత్తం స్వయం సమ్యక్ సేనేశోఽపి తదాదరాత్, పరాంకుశాయ ప్రాయచ్ఛత్ మంత్రార్థం చ మహత్తరమ్"** (లక్ష్మీదేవిచేత తనకు ఉపదేశింపబడ్డ మంత్రరత్నం అనే గొప్ప మంత్రాన్ని విష్వక్సేనులు ప్రేమతో పరాంకుశులకు ఉపదేశించారు) -అనే రీతిలో లక్ష్మీదేవివల్ల లభించిన మంత్రరత్నమనే ద్వయాన్ని సేనాపతి ఆళ్వాన్ (విష్వక్సేనులు ఆదరపూర్వకంగా నమ్మాళ్వార్లకు ఉపదేశించారు తప్ప, ఇంకొకరికి ఉపదేశించనందువల్ల, ఆ సేనైముదలియారుల గురుత్వం ఆళ్వార్ పర్యంతంలో నిలచింది.

పెరియపిరాట్టియార్‌పక్కలిలే లభ్యమాన మంత్రరత్నమాన ద్వయత్తై సేనాపతియాళ్వానుమ్ ఆదర పూర్వక నమ్మాళ్వారుక్కుపదేశిత్తు వ్యక్త్యంతరత్తిలే పోకామైయాలే అవరుడైయ గురుత్వముమ్ ఆళ్వారళవిలే నిన్ఱదు.

పెరియపిరాట్టియారుడైయవుమ్, సేనైముదలియారుడైయవుమ్ గురుత్వమానదు ఉపదేష్టృత్వముఖత్తాలే రూఢియాయ్ వన్దదిత్తనైపోక్కి అజ్ఞానతమోనివర్తకద్వారా యోగమాయ్ వన్దదన్ఱు. అస్పృష్టసంసారగంధరాయ్, అనంకుచితజ్ఞానాదిగుణయుక్తరాన సేనైముదలియారుక్కు అజ్ఞానతమఃప్రవృత్తియుణ్డాయ్, తన్నివృత్త్యర్థమాక ఉపదేశిత్తాళిల్లైయిత్తే. లోకరక్షణార్థమాక లీలావిభూతియిలే ప్రవర్తిప్పిక్కవేణ్డి అర్థత్తిన్ శీర్‌మైయాలే ఉపదేశపరంపరా ప్రాప్తమాక వేణుమెన్ఱ నినైవాలే ఉపదేశిత్తాళిత్తనై. ఆకైయాలే ఉపదేష్టృత్వపర్యాయమాన గురుత్వమే యుళ్ళదు. ఆళ్వారై క్కుఱిత్తుక్కొణ్డాన సేనైముదలియారుడైయ గురుత్వమ్ "మయర్వఱ మదినల మరుళినన్" (తిరువాయ్-1-1-1) ఎన్గిఱపడియే ప్రథమగురువాన ఎమ్బెరుమాన్ అజ్ఞాననివృత్తియై ప్పణ్ణిక్కొడుత్తు భక్తిరూపాపన్న జ్ఞానత్తై ప్రథమత్తిలే కొడుత్తానాకైయాలే ఆళ్వారుక్కు అజ్ఞానమ్ నడైయాడుకిఱదశైయిలే తన్నివృత్త్యర్థమాక ఉపదేశిక్కైయన్ఱిక్కే మయర్వఱ మదినల మరుళ ప్పెఱ్ఱ అనన్తరమ్ ఉపదేశిత్తానాకైయాలే, ఉపదేష్టృత్వరూపమాన గురుత్వ మిత్తనై.

లక్ష్మీదేవియొక్క, సేనైముదలియార్‌యొక్క గురుత్వం ఉపదేష్ట్రృత్వరూపంలో రూఢియై వచ్చింది తప్ప, అజ్ఞానతమోనివర్తనంద్వారా యోగరూపంలో వచ్చినది కాదు. (ఎందుకంటే) సంసారసంబంధం ఏమాత్రం లేనివారై, అసంకుచితాలైన జ్ఞానాదులను కలవారైన సేనైముదలియార్‌కు అజ్ఞానమనే తమస్సు కల్గిందని, దానిని పోగొట్టడంకోసం లక్ష్మీదేవి ఉపదేశించారని చెప్పే అవకాశం లేదుకదా ! లోకరక్షణంకోసం లీలావిభూతిలో (ద్వయమంత్రాన్ని) ప్రవర్తింపజేయాలని తలచి (ఆద్వయం యొక్క) అర్థంలోని గొప్పతనం వల్ల (అది) ఉపదేశపరంపరాప్రాప్తం కావాలనే భావనతో ఆమె ఉపదేశించారు. అంతే. అందువల్ల (లక్ష్మీదేవికి) ఉపదేష్టృత్వం పర్యాయమైన గురుత్వమే ఉన్నది. ఆళ్వార్లపట్ల సేనైముదలియార్‌గురుత్వం **"మయర్వఱ మదినలమ్ అరుళినన్"** అనే రీతిలో ప్రథమగురువు అయిన భగవానుడు అజ్ఞాననివృత్తిని కల్గించి, భక్తిరూపాపన్నమైన జ్ఞానాన్ని మొదటగా అనుగ్రహించినవాడు కనుక, ఆళ్వార్లకు అజ్ఞానం ప్రవర్తించే దశలో, ఆ అజ్ఞానాన్ని నివర్తింపజేయడంకోసం ఉపదేశించడమేకాకుండా, భ్రమవిప్రలంభాది దోషరహితమైన, భక్తిరూపాపన్నజ్ఞానాన్ని పొందిన తరువాత ఉపదేశించాడు. కనుక, ఉపదేష్టృత్వరూపమైన గురుత్వమే సేనైముదలియార్‌కు ఉన్నది, అంతే.

ఇని, ఇవ్వరుకుళ్ళ ఆళ్వార్ తొడక్కమాక వుళ్ళ ఆచార్యర్‌కళుక్కు, అజ్ఞానతమోనివర్తన ద్వారా వన్ద గురుత్వన్దాన్ సార్వత్రికమాక విలైశెల్ల పెఱ్ఱదిల్లై. ఎఱ్ఱనే ఎన్నిల్, భగవన్నిర్హేతుకవిషయాకారమ్ పెఱ్ఱ నమ్మాళ్వార్ **"ఊరుమ్ నాడుమ్ ఉలకుముమ్ తన్నైప్పోల్" (తిరువాయ్-6-7-2)**, **"నిన్ కణ్‌వేట్రై ఎళువిప్పనే" (తిరువిరు-96)** ఎన్ఱు ఎమ్బెరుమానోడే మార్ తట్టి **"అకలిడత్తై యారాయ్న్ద అదు తిరుత్తలావదే" (పెరియతిరు-25)** ఎన్ఱు నివృత్తరానారిత్తనైపోక్కి సంకల్పిత్తపడియే తమ్ముడైయ గురుత్వత్తై సార్వత్రికమాక విలై శెలుత్త క్కణ్డదిల్లై. సంకల్పిత్త అంశత్తిల్ శిల తిరున్దిన ఇత్తనై. ఎళున్దరుళి యిరున్ద ముప్పత్తు మూన్ఱు తిరునక్షత్రముమ్ గుణానుభవత్తుక్కుమ్, విశ్లేష వ్యసనానుభవత్తుక్కుమ్, స్వదేహదోషత్తై అఱివిక్కైక్కుమ్ ఉడలాయ్త్తు. ఆకైయాల్ ఆళ్వారుడైయ గురుత్వపూర్తిక్కుమ్ శిల వొరువా యూన్ఱి యిరుక్కుమ్.

ఆళ్వారుక్కు ఇవ్వరుకుళ్ళ నాథమునికళ్, ఉయ్యక్కొణ్డార్, మణక్కాల్‌నమ్బి, ఆళవన్దార్, పెరియనమ్బి ముదలాన నమ్‌పూర్వాచార్యర్‌కళ్ స్వస్వకాలఙ్గళిలే

ఇక, ఈ వైపుఉండే ఆళ్వార్ మొదలుగాగల ఆచార్యులకు ఆజ్ఞానమనే తమస్సును పోగొట్టడంద్వారా కల్గిన గురుత్వం సార్వత్రికంగా నిలువలేదు. ఏ విధంగా అంటే – భగవానుని నిర్హేతుకకృపకు పాత్రులైన నమ్మాళ్వార్లు **"ఊరుమ్ నాడుమ్ ఉలకముమ్ తన్నైప్పోల్"** (ఊరు, నాడు లోకం అంతటినీ తనవలె) **"ఉన్‌కణ్ వేట్రై ఎళువిప్పనే"** (నీపట్ల భక్తిని కల్గి ఉండేటట్లు చేస్తాను) అని భగవానునితో గుండెలు తట్టి (తమ నిశ్చయాన్ని ప్రకటించి) **"అకలిడత్తై ఆరాయ్న్ద అతు తిరుత్తలావతే"** (విశాలమైన ఈ లోకాన్ని విచారించి సంస్కరించడం సాధ్య మవుతుందా!) అని వెనుదిరిగారే తప్ప, తాము సంకల్పించినట్లుగా తమ గురుత్వం సార్వత్రికంగా విలువ గల్గినదిగా చూడలేకపోయారు. (వారు) సంకల్పించిన అంశంలో కొంత సంస్కరింపబడింది అంతే. (ఈ లోకంలో) వేంచేసి ఉన్న ముప్పైమూడు ఏండ్లు భగవద్గుణానుభవానికి, భగవద్విశ్లేషవ్యసనానుభవానికి, తమ దేహంలోని దోషాన్ని భగవానునకు తెలుపడానికి సరిపోయింది. అంతే. అందువల్ల ఆళ్వార్ల గురుత్వపూర్తికికూడా కొంత వైకల్యం ఉన్నది.

ఆళ్వార్లకు ఈ వైపు ఉండే నాథమునులు, ఉయ్యక్కొణ్డార్, మణక్కాల్ నమ్బి, ఆళవన్దార్, పెరియనమ్బి మొదలైన మన పూర్వాచార్యులు తమ తమ కాలాలలో ఉపదేశ-అనుష్ఠానాల ద్వారా కొందఱు జీవులను (సంసారమనే) పాడుచోటునుండి సంస్కరించి, ఉజ్జీవింపజేసి, కాలక్షేపం చేశారు. అందువల్ల వారి గురుత్వం క్వాచిత్కమే అయినది.

ఉపదేశానుష్ఠానాదిముఖత్తాలే శిల జీవాత్మాక్కళై క్కరున్దళైయిలే తిరుత్తి ఉజ్జీవిప్పిత్తు క్కాలయాపనమ్ పణ్ణిప్పోన్దార్‌కళ్. ఆకైయాలే అవర్‌కళుడైయ గురుత్వముమ్ క్వాచిత్కమాకివిట్టదు. ఇని, సర్వలక్షణోపేతమాన గురుత్వపూర్తి దీర్ఘస్థాయియాయ్ నిన్ఱు, ఘంటాపథమాయ్ క్కొణ్డు విలైచ్చెన్ఱదు నమ్ కులనాథరాన ఎమ్బెరుమానార్ తిరువవతరిత్త పిన్బుతే.

ఎమ్బెరుమాన్ సంసారిచేతనోజ్జీవనార్థమాక వేదేతిహాసపురాణాదికళై ప్రవర్తిప్పిత్తుమ్, రామకృష్ణాదిరూపేణ అవతరిత్తుమ్, ఆళ్వార్‌కళై అవతరిప్పిత్తుమ్ జగత్తై త్తిరుత్త ప్పార్‌త్తవిడత్తిల్ ఒరువరుమ్ తిరున్ద క్కాణామైయాలే ఆచార్యరూపేణ శిలరై అవతరిప్పిత్తు జగత్తై త్తిరున్దక్కడవో మెన్ఱు తిరువాళ్మొళియాళ్వానై ఏవువదు, తిరువనన్దాళ్వానై ఏవువదానవిడత్తిలుమ్ (ఆడవిట్టు) త్తిరున్దక్కాణామైయాలే, "ఇని నామే శెన్ఱు ఆచార్యరూపేణ అవతరిత్తు, చ్చితిదు కాలమ్ వరున్ది యిరున్దాకిలుమ్ జగత్తై యడైయ త్తిరుత్తక్కడవోమ్" ఎన్ఱు అమోఘుమాక సంకల్పిత్తు, ఆచార్యత్వపూర్తి కళిలేయాదల్, లక్షణఙ్గళిలేయాదల్ ఒరు కుఱైకళు మిన్ఱిక్కే సర్వలక్షణోపేతనాయ్ క్కొణ్డు ఎమ్బెరుమాన్ తానాక అవతరిత్త అవతారమితే ఎమ్బెరుమానార్. ఎమ్బెరుమానారుక్కు పిన్బుమ్ ఒరువరై అవతరిప్పిత్తు జగత్తై త్తిరున్దవేణ్డుమ్బడి

ఇక, సర్వలక్షణాలతో కూడిన గురుత్వపూర్తి దీర్ఘస్థాయిగా (చిరకాలం నిలిచేదై) ఉండి, ఘంటాపథమై విలువ కల్గినదైనది మన కులనాథులైన భగవద్రామానుజులు అవతరించిన తరువాతనే.

భగవానుడు సంసారిచేతనులను ఉజ్జీవింపచేయడంకోసం వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు మొదలైనవానిని ప్రవర్తింపజేసి, రామకృష్ణాదిరూపాలలో అవతరించి, ఆళ్వార్లను అవతరింపజేసి లోకాన్ని సంస్కరించాలని చూచినా, ఎవరూ సంస్కరింప బడినట్లు గమనించలేకపోయినందువల్ల, ఆచార్యరూపంలో కొందఱిని అవతరింపజేసి, జగత్తును సంస్కరించాలి అని శ్రీసుదర్శనుని ఆజ్ఞాపించినా, ఆదిశేషులను ఆజ్ఞాపించినా, లోకం సంస్కరింపబడినదానినిగా చూడలేకపోయినందువల్ల, "ఇక నేనే వెళ్ళి ఆచార్యరూపంలో అవతరించి, కొంతకాలం శ్రమపడి ఉండి అయినా లోకాన్ని పూర్తిగా సంస్కరిస్తాను" అని అమోఘమైన సంకల్పాన్ని చేసి, ఆచార్యత్వపూర్తిలో కాని, లక్షణాలలో కాని ఏ లోటు లేకుండా, సర్వలక్షణోపేతుడై భగవానుడు తానుగా అవతరించిన అవతారంకదా భగవద్రామానుజులు. భగవద్రామానుజులకు తరువాత ఇంకొకరిని అవతరింపజేసి, లోకాన్ని సంస్కరించవలసిన రీతిలో కాకుండా, అప్రతిహతమైన

యన్నిక్కే అప్రతిహతమనోరథనాయ్ నిన్ను సంకల్పిత్తు ఇదువే అవధియాక గురురూపేణ అవతరిత్త అవతారమాకైయాలే ఎమ్బెరుమానదు చరమగురుత్వమ్ ఇవర్ పక్కలిలేయాయ్త్తు ఉళ్ళదు.

ఇన్ద గురుత్వన్దాన్ రూఢియోగద్వయత్తాలుమ్ పరిపూర్ణమాక క్కుణ్డదు ఇవర్ పక్కలిలేయిత్తే. ఆచార్యపదమ్ నిర్వహిప్పోమ్ ఎన్ఱిరుప్పార్ పక్కల్ గురుత్వమ్‌పోలే సంకుచితమాయ్ క్కిడక్కైయన్నిక్కే, "గురు రితి చ పదం భాతి" ఎన్ఱ నాళ్‌తోఱుమ్ నాళ్‌తోఱుమ్ ఒళి విజ్జి చ్చెల్లుమ్బడియిత్తే ఎమ్బెరుమానారుడైయ గురుత్వమ్. రూఢిక్రమత్తాలే ఉపదేష్టృత్వరూపమాన గురుత్వముమ్, అనర్థమ్ కణ్డు ఆన్ఱామైయుమ్, మిక్క కృపైయుమ్ నిన్ఱు ఉపదేశిక్కిఱ ఇవర్‌పక్కలిలే ముఖ్యతమమాయిరుక్కుమ్.

ఏతద్వ్యతిరిక్తవిషయత్తిలే ఉపదేష్టృత్వరూపమాన గురుత్వమ్ నిష్కృష్ట స్వానువృత్తి పూర్వకమాయిరుక్కుమ్. నిష్కృష్టస్వానువృత్తియావదు– శిష్యరుడైయ అనువర్తనమ్ పాది, ఆచార్యనుడైయ కృపై పాదియాయ్ ఉపదేశిక్కైయన్నిక్కే, శిష్యనుడైయ అనువర్తన ప్రతీక్షనాయ్, తదనువర్తనత్తుక్కు ముఖ మలర్న్దు ఉపదేశిక్కై. నమ్మిశ్రానువృత్తి యావదు – శిష్యన్‌విషయత్తిల్ ఆచార్యనుక్కు కృపై

మనోరథాన్ని కలవాడై సంకల్పించి, ఇదే అవధిగా గురురూపంలో అవతరించిన అవతారం కనుక, భగవానుని చరమగురుత్వం వీరిలోనే ఉన్నది.

ఈ గురుత్వం రూఢి, యోగమనే రెండు రీతులలో పరిపూర్ణంగా దర్శించినది వీరిలోనే కదా ! ఆచార్యపదం నిర్వహిస్తామనేవారిపట్ల ఉండే గురుత్వంవలె సంకుచితమై ఉండడం కాకుండా, **"గురు రితి చ పదం భాతి"** అని ప్రతిదినం ప్రతిదినం మఱింత ప్రకాశాన్ని కల్గిఉండేటట్లుగాకదా భగవద్రామానుజుల గురుత్వం ఉన్నది. రూఢిక్రమంలో ఉపదేష్టృత్వరూపమైన గురుత్వం, ఇతరుల అనర్థాన్ని చూచి సహించలేని స్వభావం, గొప్ప కృప నిలచి ఉపదేశించే వీరిలో ముఖ్యతమాలుగా ఉన్నాయి.

వీరికంటే అన్యులైనవారి విషయంలోని ఉపదేష్టృత్వరూపమైన గురుత్వం నిష్కృష్ట స్వానువృత్తిపూర్వకంగా ఉంటుంది. నిష్కృష్టస్వానువృత్తి అంటే – శిష్యుల అనువర్తనం కొంత, ఆచార్యుల కృప కొంతగా ఉపదేశించడం కాకుండా, శిష్యుని అనువర్తనాన్ని ఎదురు చూచేవాడై, అతని అనువర్తనానికి ఆనందించి ఉపదేశించడం. సమ్మిశ్రానువృత్తి అంటే– శిష్యుని విషయంలో ఆచార్యునకు కృప ఉన్నా, అతనిని అనువర్తించకపోతే ముఖాన్ని ముడుచుకొని, అతనికి (శిష్యునకు) శ్రమ కల్గించి,

ఉణ్డాయిరుక్కవుమ్, తదనువర్తనాభావత్తిల్ ముఖమ్ మాఱి వరుత్తప్పడుత్తి ఉపదేశిక్కై. ఇప్పడి యన్నిక్కే మరువన్ఱి కృపామాత్రప్రసన్నాచార్యత్వముఖత్తాలే శిష్యనుడైయ దుర్గతియే పన్ఱిరాశాక మేల్ విళున్దు ఉపదేశిక్కుమ్ ఆకారమ్ ఇవరుక్కే యాయ్త్తుళ్ళదు. యోగక్రమత్తాలే అజ్ఞానతమోనివర్తనద్వారా వన్ద గురుత్వముమ్ ఇవర్‌పక్కలిలే ముఖ్యవృత్తి. ఏతద్వ్యతిరిక్త విషయజ్ఞళిల్ గురుత్వమ్ అన్యసాపేక్ష మాయిరుక్కుమ్– ఎమ్బెరుమానారై మున్నిడవేణ్డుకైయాలే.

"సంసారిజనానర్థదర్శనాసహిష్ణుత్వమ్, తద్విషయకారుణ్యమహాగుణాకరత్వం చ – అస్మత్కులనాథే, అస్మచ్ఛిషిణి, అస్మత్స్వామిని, అపరిమితోదారభావ కల్యాణ గుణగుణసాగరే, అనవధికాతిశయాశ్రితవాత్సల్యసౌశీల్యైకనిధౌ, శమదమాది సమస్తాత్మగుణైకమహార్ణవే భగవతి శ్రీమద్రామానుజార్యే వ్యవస్థితే భవతః" ఎన్ఱు సోమాశియాణ్డానుమ్ అనర్థమ్ కణ్డు ఆన్ఱామైయైయుమ్, మిక్క కృపైయుమ్ ఎమ్బెరుమానార్ పక్కలిలే వ్యవస్థితమాయిరుక్కు మెన్ఱు గురుగుణవివరణత్తిలే అరుళిచ్చెయ్‌దారిత్తే.

"అజ్ఞానతమోనివర్తనద్వారాఽ యాతగురుత్వ మప్యస్మిన్ రామానుజగురౌ ముఖ్యవృత్తి, న త్వితరేషు తై స్తస్య పురస్కృతత్వాత్" ఎన్ఱుమ్ అరుళిచ్చెయ్‌దారిత్తే.

ఉపదేశించడం. ఈ విధంగా కాకుండా మచ్చ లేని కృపామాత్రప్రసన్నాచార్యత్వరూపంలో శిష్యుని దుర్గతినే ఆలంబనంగా చేసికొని, అనుగ్రహించి, ఉపదేశించే ఆకారం వీరికే (భగవద్రామానుజులకే) ఉన్నది. యోగక్రమంలో అజ్ఞానతమోనివర్తనంద్వారా వచ్చిన గురుత్వం వీరిపట్లనే ముఖ్యవృత్తిని కల్గి ఉన్నది. మిగిలినవారి విషయంలోని గురుత్వం అన్యసాపేక్షమై ఉన్నది – (ఎందుకంటే) అది భగవద్రామానుజులను పురస్కరించుకోవలసి ఉన్నది కనుక.

"సంసారంలో పరిభ్రమించే చేతనుల అనర్థాన్ని చూచి సహించలేకపోవడం, వారి విషయంలో కరుణ అనే గొప్పగుణాన్ని కల్గినవారై ఉండడం – మనకు కులనాథులై, మనకు శేషిభూతులై, మనకు స్వామియై, అంతు లేని గొప్పతనాన్ని కల కల్యాణగుణాలకు సముద్రంవంటివారై, అంతు లేని గొప్పతనాన్ని కల ఆశ్రితవాత్సల్య, సౌశీల్యాలకు అద్వితీయమైన నిధియై, శమదమాది అన్ని ఆత్మగుణాలు చేరే గొప్ప సముద్రమై, భగవానులై ఉండే శ్రీరామానుజాచార్యుల వారియందే వ్యవస్థితాలై (నిలకడకల్గినవై) ఉన్నాయి" అని సోమాశి ఆణ్డాన్ కూడా అనర్థాన్ని చూచి సహించలేని స్వభావం, గొప్ప కృప భగవద్రామానుజుల యందే సుస్థిరంగా ఉన్నాయని గురుగుణవివరణ మనే గ్రంథంలో అనుగ్రహించారు.

ఇప్పడి సర్వప్రకారగురుత్వలక్షణపూర్తియైయుడైయరాయ్, చరమగురురూపేణ భగవదవతారమాన ఎమ్బెరుమానారుడైయ అభిమానమే ఉజ్జీవనేచ్ఛుక్కళాన సమస్తచేతనరుక్కుమ్ ఉత్తారకమ్. ఏతద్వ్యతిరిక్త గురుజనజ్ఞుక్కెల్లామ్ ఉపకారత్వమే యుళ్ళదు. చరమగురురూపేణ భగవదవతారమాన ఎమ్బెరుమానారుడైయ వైభవత్తై ప్రథమత్తిలే ఇవనుక్కు ఉళ్ళపడి యుణర్త్తి. అవరుడైయ అభిమానమే ఇవనుక్కు సంసారనిస్తరణోపాయమెన్నుమ్ పరమార్థత్తైయుమ్ అఱివిత్తు, తద్గుణానుసంధానమే కాలక్షేపవిషయ మెన్నుమ్ ఉపదేశిత్తు, అవ్వళ్ళియాలే ఇచ్చేతనునుక్కు ఉపకారకరాయ్ పోరువర్కళ్.

ఏవం సర్వప్రకారగురులక్షణపూర్ణచరమగురురూప భగవదవతారరామానుజ గురో రభిమాన ఏవ ఆత్మోజ్జీవనాపేక్షాణా మఖిలచేతనానామ్ సంసారనిరయగర్త నిస్తరణోపాయః. తద్వ్యతిరిక్తపూర్వాపరగురుజనానామ్ ఉపకారకత్వ మేవ, న తూత్తారకత్వమ్. తే పునః అస్య సంసారిచేతనస్య ఆత్మహితైషిణః ప్రథమతో అస్మచ్ఛేషిణః పరమకారుణికస్య అపరిమితోదారభావస్య భగవతః శ్రీరామానుజ గురోః వైభవ ముపదిశ్య, తస్యాభిమాన ఏవ సంసృతినిస్తరణోపాయః, తద్గుణాను

"అజ్ఞానమనే తమస్సును నివర్తింపజేయడంద్వారా ఏర్పడిన గురుత్వం శ్రీరామానుజులవద్ద ముఖ్యవృత్తిని కల్గి ఉన్నది. అంతే తప్ప, మిగిలినవారిపట్ల ఆ విధంగా ముఖ్యవృత్తిని కల్గినది కాదు – వారు శ్రీరామానుజులను పురస్కరించుకోవలసి ఉన్నది కనుక" అని కూడా గురుగుణవివరణంలో అనుగ్రహించారుకదా! ఈ రీతిలో అన్ని విధాలైన గురులక్షణపూర్తిని కలవారై, చరమగురురూపంతో భగవదవతారమైన భగవద్రామానుజుల అభిమానమే ఉజ్జీవించాలని కోరే చేతనులందఱికి ఉత్తారకం. వీరికంటే మిగిలిన ఆచార్యులకు అందఱికీ ఉపకారత్వమే ఉన్నది. (వారు) చరమగురురూపంతో భగవదవతారం అయిన భగవద్రామానుజుల వైభవాన్ని మొట్టమొదట జీవులకు (ముముక్షువునకు) యథాతథంగా తెలిపి, వారి అభిమానమే ఇతనికి సంసారం దాటడంలో ఉపాయమనే పరమార్థాన్ని తెలిపి, తద్గుణానుసంధానమే కాలక్షేపవిషయమని ఉపదేశించి, తద్వారా ఈ జీవునకు ఉపకారం చేస్తారు.

"ఈ విధంగా అన్నివిధాలైన గురులక్షణాలతో పూర్ణమైన చరమగురుభగవదతార రూపం అయిన శ్రీరామానుజులనే గురువులపట్ల అభిమానమే ఆత్మోజ్జీవనాన్ని కోరే చేతనులందఱికి సంసారమనే నరకరూపంనుండి బయటపడడానికి తగిన ఉపాయం. వారి ముందు, వెనుకలలో ఉండే మిగిలిన ఆచార్యులకు ఉపకారకత్వమే ఉన్నది తప్ప

సంధాన మేవ కాలక్షేపవిషయ ఇతి జ్ఞాపయిత్వా, తద్ద్వారా చేతనస్య పరమోపకర్తారో భవంతి" ఎన్ను గురుగుణవివరణత్తిలే అరుళిచ్చెయ్దారిఱే సోమాశియాణ్డాన్. తద్వ్యతిరిక్తవిషయజ్ఞళిల్ ఆచార్యత్వముమ్ ఉపదేష్టృత్వముఱత్తాలే రూఢిక్రమాగత మాన ఆచార్యత్వ మొళిన్దు యోగక్రమత్తాలే వన్ద ఆచార్యత్వ మన్ఱు. అదు ముఖ్యవృత్తియాక కణ్డదు నమ్ కులనాథరాన ఎమ్బెరుమానార్ పక్కలిలే యాయ్త్తు. వడుకనమ్బి "ఆచార్యపద మెన్ఱు తనియే ఒరు పదమ్; అదుళ్ళదు ఎమ్బెరుమానారుక్కేయాయ్త్తు" ఎన్ఱు అరుళిచ్చెయ్దారిఱే. ఆవధారణత్తాలే అన్యయోగవ్యవచ్ఛేదమ్ పణ్ణప్పడుకిఱదు.

ఆచార్యత్వపదం తథైవ గురుతా యోగక్రమాదాగతే
జ్ఞానాభావతమోనివృత్తికరణశ్రుత్యర్థనిష్ఠాపనాత్ ।
కారుణ్యైకనిధౌ భవాబ్ధితరణప్రాబోధకోత్తారకే
శ్రీమల్లక్ష్మణయోగిని వ్యవసితే నాన్యేషు మాన్యేష్వసి ॥

ఉత్తారకత్వం లేదు. వారు ఈ సంసారిచేతనుని ఆత్మయొక్క మంచిని కోరేవారై, మొట్టమొదటగా మనకు స్వామియై, పరమకారుణికులై, అంతు లేని ఔదార్యాన్ని కలవారైన భగవద్రామానుజాచార్యులవారి వైభవాన్ని ఉపదేశించి, వారి అభిమానమే సంసార సముద్రాన్ని దాటడానికి ఉపాయం అని, వారి గుణానుసంధానమే కాలక్షేపానికి విషయమని తెలిపి, తద్వారా ఈ జీవునకు గొప్ప ఉపకారాన్ని చేస్తున్నారు"– అని గురుగుణ వివరణంలో సోమాశియాణ్డాన్ అనుగ్రహించారుకదా! మిగిలినవారి విషయంలోని ఆచార్యత్వం ఉపదేష్టృత్వరూపంలో రూఢిక్రమంలో వచ్చిన ఆచార్యత్వం తప్ప, యోగక్రమాన వచ్చిన ఆచార్యత్వం కాదు. అది ముఖ్యవృత్తిని కల్గినదిగా చూచినది మన కులనాథులైన భగవద్రామానుజుల విషయంలోనే. వడుకనమ్బి – "ఆచార్యపదమన్నది ప్రత్యేకంగా ఒక స్థానం; అది శ్రీరామానుజులకే ఉన్నది" అని అన్నారు కదా. ఇక్కడ **"ఎమ్బెరుమానుక్కే"** అనే పదంలోని అవధారణార్థకమైన ఏవకారంవల్ల అన్యయోగ వ్యవచ్ఛేదం చేయబడింది. (ఇంకొకరికి ఆచార్యపదం లేదని తెలుపబడింది)

"ఆచార్యపదవికి, ఆచార్యత్వానికి యోగక్రమంలో అర్థాన్ని గ్రహించినపుడు – అజ్ఞానమనే చీకటిని పోగొట్టడంచేత, వేదార్థంలో సుస్థిరంగా ఉండేటట్లుగా చేయడంచేత కరుణకు అద్వితీయనిధి, సంసారసముద్రాన్ని దాటించే ఉత్తారకులు అయిన శ్రీరామానుజాచార్యులవారి వద్దనే (అవి రెండు) స్థిరంగా ఉన్నాయి. గౌరవించదగినవారైనా, మిగిలిన ఆచార్యులవద్ద అవి నిలకడగా లేవు". అని కదా సోమాశియాణ్డాన్ పలికేవారు. యోగక్రమంవల్ల వచ్చిన ఆచార్యత్వం అంటే–

ఎన్నితే సోమాశియాణ్డాన్ పణిక్కుమ్బది. యోగక్రమాదాగతమాన ఆచార్య కత్వ మావదు-

ఆచినోతి హి శాస్త్రార్థా నాచారాన్ స్థాపయత్యపి ।
స్వయ మాచరతే యస్తు స ఆచార్య ఇతి స్మృతః ॥
(ప్రపన్నామృతమ్-6-3-5,6)

ఎన్గిఱపడియే ఏతత్ప్రతిపాద్యమాన ఆచారజ్గళై యుడైయనాయిరుక్కై. అదావదు - (ఆచినోతి) - వేదాన్తజ్గళిలే పల విడజ్గళిలుమ్ కూళముమ్, పలాప్పిశినుమ్పోలే ప్రాప్తాప్రాప్తవివేకమ్ పణ్ణ అరిదామ్బడి కలన్దు కట్టియాయ్ నగుణపరమాయుమ్, నిర్గుణపరమాయుమ్, అభిన్నపరమాయుమ్, భిన్నపరమాయుమ్, భిన్నాభిన్నపరమాయుమ్ పోరుకిఱ వాక్యప్రతిపాద్యజ్గళాన అర్థజ్గళై ఎల్లామ్ ఉరువక్కణ్డు ధరిత్తు సకలశాఖా ప్రత్యయముఖత్తాలే అగ్రాహ్యమాన అర్థజ్గళై ఒదుక్కి, ఉపాదేయమాన అర్థాంశజ్గళై అవిరోధేన ఒన్ఱుమ్ శిదఱామల్ "హంసో యథా క్షీర మివాంబుమిశ్రమ్" (ఉత్తరగీత-3-10) ఎన్గిఱపడియే మఱువిల్లాదపడి తిరట్టి ఎడుక్కుమ్ ఉపకారత్తై చ్చొల్లుకిఱదు. "హి" శబ్దమ్ ప్రసిద్ధిపరమ్. అదావదు - ఇప్పడి ఉపాదేయమాన అంశజ్గళై త్తిరట్టి ఎడుక్కవల్ల శక్తిప్రసిద్ధియై చ్చొన్నపడి. అన్దియే, హేతుపర మాకవుమామ్.

"ఎవడు శాస్త్రార్థాలను సేకరించి, తాను వాటి ప్రకారం నడచుకొంటూ, ఇతరులను ఆ ఆచారంలో నిలకడగా ఉండేటట్లు చేస్తాడో, అతడే ఆచార్యుడనబడుతున్నాడు"

అనే రీతిలో శాస్త్రాలలో ప్రతిపాదింపబడ్డ ఆచారాలను కలవాడై ఉండడం. అంటే- **(ఆచినోతి)** - వేదాంతాలలో పలు చోట్ల చెత్తకుప్ప, పనసపండులోని పీచువలె ప్రాప్తం ఇది, అప్రాప్తం ఇది - అని వివేకించి చూడడానికి సాధ్యం కాని రీతిలో కలిసిపోయిన, గడ్డయై, సగుణపరంగాను, నిర్గుణపరంగా, అభిన్నపరంగాను, భిన్నపరంగాను, భిన్నాభిన్నపరంగాను ఉండే వేదవాక్యాలద్వారా ప్రతిపాదింపబడే అర్థాలను అన్నిటిని గమనించి అర్థం చేసికొని, సకలశాఖా ప్రత్యయన్యాయంతో అగ్రాహ్యమైన అర్థాలను మఱుగుపఱచి, ఉపాదేయమైన అర్థాంశాలను అవిరోధంగా ఏమీ చెదఱిపోకుండా **"హంసో యథా క్షీర మివాంబుమిశ్రమ్"** అనే రీతిలో దోషం లేనట్లుగా సంగ్రహించి తీసి ఇచ్చే ఉపకారాన్ని (ఈపదం) తెలుపుతున్నది. **"హి"** శబ్దం ప్రసిద్ధిని తెలుపుతున్నది. అంటే - ఈ విధంగా ఉపాదేయాలైన అంశాలను సంగ్రహించి తీయగల శక్తి ప్రసిద్ధిని తెలుపుతున్నది. లేక, హేతుపరంగా కూడా దీనిని చెప్పవచ్చు.

(శాస్త్రార్థాన్) వేదార్థాన్ ఎన్దపడి. "వేదశాస్త్రావిరోధినా" (మనుస్మృతి-12-106) ఎన్గ్గుడవదిత్తే. "వేదనూల్" (తిరుమాలై-3)ఎన్దు ముణ్డిత్తే. ఇదు ఉపరితనభాగత్తుకుమ్ ఉపలక్షణమ్. అన్దిక్కే, "శాస్త్రమ్" ఎన్ఱ పూర్వభాగత్తై చ్చొల్లి, అర్థశబ్దత్తాలే ఉపరితనభాగత్తై చ్చొల్లవుమామ్. ఇత్తై శాస్త్ర మెన్ఱదు "శాసనాచ్ఛాస్త్రమ్" ఎన్గిఱపడియే "ఇదమ్ కురు, ఇదమ్ మా కార్షీఃఁ" ఎన్ఱ విహితప్రతిషిద్ధ వివేకోపదేశముఖత్తాలే కర్తావాన ఇచ్చేతనన్ మర్యాదైయిలే ప్రవర్తిప్పిత్తుక్కొణ్డు పోరుకైయాలే. ఇప్పడి పూర్వోత్తరభాగద్వయరూపేణ అవస్థితజ్గళాన వేదవేదాన్త ప్రతిపాద్యజ్గళాయిరున్దుళ్ళ అర్థజ్గళై అఱివదు - వర్ణానుబన్ధికళాయుమ్, భగవదారాధనరూపజ్గళాయుమ్, తత్ప్రాప్తిసాధనభూతజ్గళాన ఉపాసనాదికళాయుముళ్ళ క్రియాకలాపజ్గళై- ఎన్దపడి.

(ఆచారాన్) - ఆచారజ్గళావన - శిష్టాచారజ్గళ్ ఎన్దపడి. ధర్మజ్ఞ సమయత్తైయిత్తే మున్దుఱ మున్నుమ్ స్థాపిక్కవేణ్డువదు. ప్రమాణోపాదానత్తాల్

(శాస్త్రార్థాన్) - వేదార్థాలని అర్థం. **"ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా, యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః"** (శ్రుతిస్మృతులలో చెప్పబడ్డ అర్థాలను ఆ శ్రుతి స్మృతులకు అవిరుద్ధాలైన తర్కాలను పురస్కరించుకొని ఎవడు అర్థనిర్ణయాన్ని చేస్తున్నాడో, అతడే ధర్మాన్ని తెలిపినవాడు. ఆ విధంగా చేయనివాడు ధర్మాన్ని తెలియలేడు) అని చెప్పబడుతున్నది కదా! **"వేదనూల్"** అని చెప్పబడిందికదా. ఇది ఉపరితనభాగానికి (వేదాంతాలకు) కూడా ఉపలక్షణం. లేక, **"శాస్త్రమ్"** అని పూర్వభాగాన్ని తెల్పి, **"అర్థాన్"** అని వేదాంతాలనుకూడా చెప్పవచ్చు. పూర్వభాగాన్ని **"శాస్త్రమ్"** అని అనడం - **"శాసనాత్ శాస్త్రమ్"** అనే రీతిలో "దీనిని చేయి, దీనిని చేయవద్దు" అని విహితకార్యాల, నిషిద్ధ కార్యాల వివేకాన్ని ఉపదేశించడంద్వారా కర్త అయిన ఈ జీవుని కట్టుబాటులో ఉండేటట్లుగా నడపించడంవల్ల. ఈ విధంగా పూర్వోత్తరభాగద్వయ రూపంగా ఉండే అర్థాలను తెలియడం అంటే -ఆయా వర్ణాలకు సంబంధించినవిగాను, భగవదారాధన రూపాలుగాను, ఆ భగవానుని పొందడంలో సాధనాలైన ఉపాసనాదులుగాను ఉండే క్రియాకలాపాలను తెలియడమని భావం.

(ఆచారాన్) - ఆచారాలంటే - శిష్టాచారాలని అర్థం. ధర్మాచారాలనుకదా మునుముందుగా స్థాపించవలసినది. ప్రమాణోపాదానంతో మొదటగా గ్రహింపబడినందువల్ల ఇది ప్రబలంకదా. శాస్త్రరూపప్రమాణంకంటే శిష్టాచారం ప్రబలం అనే అర్థం స్ఫురించడం కోసంకదా మొదటమొదటలో **"యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః"**

ప్రథమోపాత్తమాకైయాలే ప్రబలమ్ ఎన్ను మర్థమ్ తోన్రవేణ్డి ప్రథమత్తిల్ "యద్యదాచరతి శ్రేష్ఠః" (గీత-3-21) ఎన్దానిఱే భగవానుమ్, "మేలైయార్ శెయ్వనకళ్" (తిరుప్పావై-26) ఎన్దాళిఱే ఆణ్డాళుమ్. శిష్టాచారజ్ఞళ్ దాన్ పలవామ్. ఇదోడన్దు -

(స్వయ మాచరతే) "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" (గీత-4-8) ఎన్దవన్ తానే "ఉత్సీదేయు రిమే లోకాః న కుర్యాం కర్మ చేదహమ్, ... వర్త ఏవ చ కర్మణి" ఎన్ద స్వానుష్ఠానముఖత్తాలే ధర్మసంస్థాపనమ్ పణ్ణువిడిల్ లోకోత్సాదనమ్ పిఱక్కుమ్ ఎన్దానిఱే. బదరికాశ్రమత్తిలే తిరుమంత్రోప దేశమ్ పణ్ణుమళవిల్ తానే నరనారాయణ రూపేణనిన్ఱు, నారాయణాంశమ్ ఆచార్యరూపమాకవుమ్, నరాంశమ్ శిష్యరూపమాకవుమ్ నిన్ఱు ఉపదేశిత్తానిఱే శిష్యనాన నరనుక్కు, స్వానుష్ఠానముఖత్తాలే శెయ్యావిడిల్ లోకమ్ కొళ్ళాదు ఎన్ఱు. (యః) యచ్ఛబ్దమ్ ఇవై యెల్లామ్ అసంకుచితమాక నిర్వహిక్కవల్ల అనుష్ఠాతా

(జ్ఞానానుష్ఠానాలతో గొప్పవాడు ఏ ఏ కర్మలను అనుష్ఠిస్తాడో, వాటినే సామాన్యమానవుడు అనుష్ఠిస్తాడు. ఆ కర్మలను ఎంతవరకు చేస్తాడో అంతవరకే సామాన్యమానవుడు అనుష్ఠిస్తాడు) అని భగవానుడు అన్నాడు. గోదాదేవికూడా **"మేలైయార్ శెయ్వనకళ్"** అని అన్నారు కదా. శిష్టాచారాలు అనేకం. ఇంతమాత్రమే కాదు.

(స్వయ మాచరతే) "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే) (మంచివారిని కాపాడడంకోసం, ధర్మాన్ని చక్కగా సుస్థాపన చేయడంకోసం ప్రతియుగంలోను నేను పలు విధాలుగా అవతరిస్తాను) అని పల్కినవాడే **"ఉత్సీదేయు రిమే లోకాః న కుర్యాం కర్మ చేదహమ్, సంకరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః, న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన, నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి"** (నేను నా కులానుగుణమైన కర్మలను చేయకపోతే నా మార్గాన్ని అనుసరించే ఈ లోకం వారి వారి కర్మలను చేయకుండా నశించిపోతారు. కులాల సంకరాన్ని చేసేవాడను నేను కాగలను. అందువల్లనే ఈ జనాలను తరువాతి కాలంలోకూడా ఉజ్జీవనం లేనివారినిగా చేసినవాడనవుతాను. పార్థా! మూడు విధాలైన యోనులలో అవతరించిన నాకు చేయవలసిన కర్మ ఏదీ లేదు. ఎందుకు? అని అంటే, ఇంతవరకు లభించనిది, ఒక కర్మను చేసి నేను పొందవలసినది ఏదీ లేదు. ఆ విధంగా నేను ఉన్నా, నేను అవతరించిన ఆ యా వర్ణాశ్రమాలకు తగినట్లుగా కర్మలను ఆచరిస్తాను) అని అంటూ తన అనుష్ఠానంద్వారా ధర్మసంస్థాపనం చేయకపోతే లోకనాశనం

వినుడైయ స్వరూపవైలక్షణ్యప్రసిద్ధియై చ్చొల్లుకిఱదు. "తు" శబ్దమ్ ఇవనుడైయ వ్యపదేశ్యత్వవిశేషద్యోతనార్థకమాయిరుక్కిఱదు.

(స ఆచార్య ఇతి స్మృతః) అవన్దాన్ "ఆచార్యన్" ఎన్ఱు నినైక్కప్పడుమవన్.

(సః) - యచ్ఛబ్దత్తాలే శొల్లప్పట్ట స్వరూపవైలక్షణ్యత్తైయు ముడైయవన్.

(ఆచార్య ఇతి) - ఇదువేయాయ్త్తు ఇవనుక్కు నిరూపకమ్.

(స్మృతః) - ఇప్పడిప్పట్ట ఆచార్యనాయ్త్తు నిరంతరసంస్మృతిక్కు విషయభూత నాకిఱవన్. ఇప్పడిప్పట్ట ఆచార్యత్వమ్ సదాచార్యకృత్యఙ్గళిల్ ఒన్ఱుమ్ కుఱైవన్ఱి సర్వప్రకారపరిపూర్ణరాన ఎమ్పెరుమానారుక్కే వ్యవస్థితమ్, తద్వ్యతిరిక్తవిషయఙ్గళిల్ సమ్మిశ్రవ్యావహారికమాన ఆచార్యత్వమే యుళ్ళదు.

ఆచార్యత్వ ముపాయతాత్మక మహో రామానుజార్యే గురౌ
నాన్యేష్వార్యవరేషు తే యతివరాధీనాత్మసత్తా యతః ।

జరుగుతుంది- అని అన్నాడుకదా. బదరికాశ్రమంలో తిరుమంత్రోపదేశం చేసేటపుడు తానే నరనారాయణుల రూపంలో అవతరించి, నారాయణాంశం ఆచార్యరూపంగాను, నరాంశం శిష్యరూపంగాను నిలచి ఉపదేశించాడుకదా:- శిష్యుడైన నరునకు తన అనుష్ఠానరూపంలో ఉపదేశించకపోతే లోకం దానిని గ్రహించదు- అని.

(యః) యచ్ఛబ్దం వీటిని అన్నిటినీ పూర్తిగా నిర్వహించగల్గిన అనుష్ఠాతయొక్క స్వరూపవైలక్షణ్యంలోని ప్రసిద్ధిని తెలుపుతున్నది. **"తు"** శబ్దం ఇతనియొక్క (అనుష్ఠాత యొక్క) వ్యపదేశ్యత్వాన్ని ఆచార్యుడు చెప్పతగినవాడనే విషయాన్ని విశేషంగా ప్రకాశింపజేస్తుది.

(స ఆచార్య ఇతి స్మృతః) అతడే "ఆచార్యుడు" అని భావింపబడతాడు.

(సః) యచ్ఛబ్దంతో చెప్పబడే స్వరూపవైలక్షణ్యాన్ని కలవాడు అతడు .

(ఆచార్య ఇతి) - అదే (ఈ ఆచార్యశబ్దమే) ఇతనికి నిరూపకం.

(స్మృతః) - ఇటువంటి ఆచార్యుడే నిరంతరమైన స్మృతికి విషయభూతుడు అవుతున్నాడు. ఇటువంటి ఆచార్యత్వం సదాచార్యకృత్యాలలో ఏదీ లోటు లేకుండా అన్ని విధాలుగా పరిపూర్ణులైన భగవద్రామానుజులలోనే స్థిరంగా ఉన్నది. మిగిలినవారి విషయంలో సమ్మిశ్రవ్యావహారికం అయిన ఆచార్యత్వమే ఉన్నది.

ఆచార్యత్వ ముపాయతాత్మక మహో ! రామానుజార్యే గురౌ
నాన్యేష్వార్యవరేషు తే యతివరాధీ నాత్మసత్తా యతః ।

తస్మాదార్యపరంపరాశ్రితపదాంభోజస్య పాదాశ్రయః
కర్తవ్య స్స్పహితైషిభిః కిల జనైః సంసారసంఛిత్తయే ॥

ఎన్నక్కడవదితే.

ఉపాయాత్మక మాచార్యస్వరూపం సువ్యవస్థితమ్ ।
అస్మచ్ఛేషిణి యోగీంద్రే లక్ష్మణార్యే మహాత్మని ॥

అన్యేషా మపి సర్వేషాం గురూణాం న సమర్థితమ్ ।
వ్యావహారిక మేవాస్మిన్ గురువర్గే న ముఖ్యతా ॥

యదధీనాత్మసత్తాద్యాః దేశికా స్సత్త్వవిత్తమాః ।
తత్కృతేనాభిమానేన తేషాం ముక్తి ర్న సంశయః ॥

తస్మాదార్యపరంపరాశ్రితపదాంభోజస్య పాదాశ్రయః
కర్తవ్య స్స్పహితైషిభిః కిల జనైః సంసారసంఛిత్తయే ॥

(ఉత్తారకరూపమైన ఆచార్యత్వం ఆచార్యులైన శ్రీరామానుజులు ఒక్కరియందే ఉన్నది. ఇక వేఱే ఏ అచార్యశ్రేష్ఠులలోను లేదు. ఎందుకు ? అని అంటే, వారు అందఱు ఆ యతిరాజుల చేత సత్తను పొందింపబడ్డారుకదా! అందువల్ల తమ హితాన్ని కోరేవారు. ఆచార్యపరంపరలో ఉత్తారకంగా గ్రహింపబడ్డ శ్రీచరణపద్మాలను కల ఆ రామానుజుల శ్రీపాదాలనే సంసారం పూర్తిగా నశింపజేసికోవడంకోసం ఆశ్రయించాలి) అని చెప్పబడుతున్నది కదా!

ఉపాయాత్మక మాచార్యస్వరూపం సువ్యవస్థితమ్ ।
అస్మచ్ఛేషిణి యోగీంద్రే లక్ష్మణార్యే మహాత్మని ॥

ఉత్తారకత్వ రూపం అయిన ఆచార్యస్వరూపం – మనకు శేషి, మహాత్ముడు, యతిరాజు అయిన శ్రీరామానుజాచార్యులవారియందే చక్కగా నిలచి ఉన్నది. మిగిలిన ఆచార్యులు అందరిలోను రూఢిద్వారా వ్యవహరింపబడుతున్నదితప్ప ముఖ్యత్వాన్ని కల్గినది కాదు. భగవద్రామానుజుల అభిప్రాయాన్ని తెలిసినవారిలో గొప్పవారైన ఆ ఆచార్యులు వారికి (రామానుజులకు) అధీనమైన సత్తాస్థితి ప్రవృత్తులను కలవారై ఉండడంచేత, వారి అభిమానంతో వారికి మోక్షం ఏర్పడుతుంది– అనే విషయంలో సందేహం లేదు. వీరిని ఉత్తారకులుగా వరించేటట్లు చేయడంవల్ల మిగిలిన పూర్వాచార్యులు ఈ చేతనునకు ఉపకారం చేసిన వారవుతున్నారు అయినా, వారు మోక్షాన్ని ఇచ్చే ఉత్తారకులు కారు.

ఏతద్వరణకర్తృత్వాత్ ప్రాక్తనా గురవ స్స్వయమ్ ।
భవంత్యస్యోపకర్తారో న ముక్తిఫలదా హి తే॥
తస్మాదుజ్జీవనేచ్ఛూనాం భవాబ్ధిం తర్తు మిచ్ఛతామ్ ।
అస్మత్కులపతేః శ్రీమల్లక్ష్మణార్యస్య ధీమతః ॥
అంఘ్రియుగ్మాదృతే తేషా ముపాయో నైవ దృశ్యతే ॥

ఎన్ను వాదికేసరి అళగియమణవాళ చ్చీయర్ అరుళిచ్చెయ్‌దారితే.

నఞ్జీయరుమ్– "చిదచిదీశ్వరతత్త్వస్వరూప స్వభావతిరోధాయక సంసారసంబంధ నివృత్తిపూర్వక నిరవధికానందజనకభగవత్ప్రాప్తిరూప మోక్షమహాఫలప్రదాననిపుణమ్, అప్రతిహతోపాయాత్మకమ్ ఆచార్యత్వం హి పరమకారుణికస్య అపరిమితోదారభావస్య అనవధికాతిశయాశ్రితవాత్సల్య సౌశీల్యగుణాకరస్య, నిష్కృష్ట శమదయాద్యాత్మగుణగణౌఘమహార్ణవస్య, నిఖిలనిగమ శిరోవిజ్ఞానవిచక్షణస్య, అనవరతవిదిత భగవత్స్వరూప రూపగుణ విభూతిజాతయాథాత్మ్యస్య, ప్రపన్నజన కూటస్థభగవత్పరాంకుశపాదారవింద

అందువల్ల ఉజ్జీవించాలని తలచేవారై సంసారసముద్రాన్ని దాటాలని తలచేవారికి తమ కులపతి, గొప్ప జ్ఞానాన్ని కలవారు అయిన శ్రీరామానుజుచార్యులవారి శ్రీచరణద్వంద్వం తప్ప వేఱు ఉపాయం ఏదీ కనబడడం లేదు) అని అంటూ వాదికేసరి అళగియమణ వాళచ్చీయర్ అనుగ్రహించారు కదా!

నంజీయర్‌కూడా – "చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు – అనే మూడు తత్త్వాలలోని స్వరూప స్వభావాలను మఱుగుపఱచే సంసారసంబంధాన్ని తీర్చడంద్వారా అంతు లేని మహానందాన్ని కల్గించే భగవత్ప్రాప్తి అనే, మోక్షమనబడే మహాఫలాన్ని కల్గించగల్గినది, ఏ అడ్డు లేని గొప్ప ఉపాయరూపమైనది అయిన ఆచార్యత్వం – పరమకారుణికులు, నిరవధికమైన ఔదార్యాన్ని కలవారు, అంతులేని గొప్పతనాన్ని కల ఆశ్రితవాత్సల్యం, సౌశీల్యం అనే గుణాలకు ఆశ్రయభూతులు, నిర్దుష్టమైన శమ, దమం– మొదలైన ఈ ఆత్మగుణగణాలకు ఆశ్రయమైన మహాసముద్రం వంటివారు, అన్ని వేదాంతవాక్యాల అర్థాన్ని చక్కగా వివేకించి తెలియగల్గినవారు, భగవానుని స్వరూపరూపగుణ విభూతుల యాథాత్మ్యాన్ని ఎల్లప్పుడు దర్శించేవారు, ప్రపన్నజనకూటస్థులైన, భగవత్పరాంకుశులు నమ్మాళ్వార్ల పాదారవిందయుగళరూపులు, తమకు ముందు వెనుకలలో ఉండే అందఱు ఆచార్యులచేత ఆశ్రయింపబడ్డ, విమలం అయిన చరణకమలయుగళాన్ని కలవారు, సంసారమండలంలో ఉండే సకలచేతనులను ఉజ్జీవింపజేయడంలోనే లగ్నమైన చిత్తాన్ని

యుగళభూతస్య, పరావరనిఖిలగురుజన సమాశ్రితవిమలచరణకమలయుగ్మస్య, సంసారి సకలచేతనోజ్జీవనకరణైకదత్తచిత్తస్య, భగవతః శ్రీరామానుజగురో రేవ వ్యవస్థితం, న త్వితరేషు, తే పున స్సర్వే రామానుజార్యాయత్తాత్మసత్తాస్థితిప్రవృత్తయః తదభిమానాంతర్భూతాః తచ్చరణారవిందయుగళ మేవ శరణం మన్వానాః, స్వాశ్రితానా మపి తదేవ శరణ ముపదిశంతః, తత్సంబంధఘటనాదేవ స్వాశ్రిత సర్వజనోపకర్తారో భవంతి." ఎన్ను అరుళిచ్చెయ్దారిఱే. ఇప్పడి తత్త్వవిదగ్రేసరరాన పూర్వతన సకలగురుజనజ్ఞాలుమ్ అఱుదియిట్టప్పట్ట సర్వప్రకారగురులక్షణ పూర్ణమాన ఆచార్యత్వత్తైయుడైయవరాయ్, భగవదవతారమాన ఎమ్బెరుమానారే సకలచేతనర్క్కుమ్ ఉత్తారకరాకైయాలే ఏతదభిమతాంతర్భూతరాయ్ ఉజ్జీవిక్కుమ తొళ్ళియ సంసారిచేతనర్క్కు వేఱు ఉజ్జీవనత్తుక్కు వళ్ళియిల్లైయిఱే.

సత్యం సత్యం పున స్సత్యం యతిరాజో జగద్గురుః ।
స ఏవ సర్వలోకానా ముద్ధర్తా నాఽత్ర సంశయః ॥

(ప్రపన్నామృతమ్-61-45)

కలవారు అయిన భగవద్రామానుజాచార్యులవారిలోనే చక్కగా స్థిరంగా ఉన్నది. ఇక ఎవరిలోను లేదు. వారు అందఱు శ్రీరామానుజాచార్యులవారిచేత సత్తాస్థితిప్రవృత్తులను పొందినవారై, వారి అభిమానంలో అంతర్భూతులై, వారి శ్రీచరణపద్మయుగ్మాన్నే ఉపాయంగా గ్రహించేవారై, ఆ శ్రీరామానుజుల సంబంధాన్ని కల్గించడం ద్వారానే తమను ఆశ్రయించిన అందఱికి ఉపకారాన్ని చేసేవారై ఉన్నారు"- అని అన్నారు కదా ! ఈ విధంగా తత్త్వవేత్తలలో గొప్పవారైన, ప్రాచీనులైన అందఱు ఆచార్యులచేత నిశ్చయింపబడ్డ అన్ని విధాలైన గురులక్షణాలలో పూర్ణమైన ఆచార్యత్వాన్ని కలవారై, భగవదవతారరూపులైన భగవద్రామానుజులే సకలచేతనులకు ఉత్తారకులు కనుక ఈ రామానుజుల అభిమానంలో ఒదిగి ఉండేవారై ఉజ్జీవించడంతప్ప సంసారిచేతనులకు ఉజ్జీవించడానికి ఇంకొక గతి లేదు కదా !

"ముమ్మాఱు నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. శ్రీరామానుజులే లోకాలను రక్షించేవారు. అన్ని లోకాలను ఉద్ధరించేవారు వారే. ఇందులో సందేహం లేదు."

అని అంటూ కణియనూర్ శిఱియాచ్చాన్ అనే ఆచార్యులు సచేలస్నానపూర్వకంగా శ్రీశఠకోపాన్ని తలలో పెట్టుకొని, భగవద్రామానుజుల అభిమానమే ఉత్తారకం, ఇది తప్ప సంసారి జీవులు ఉజ్జీవించడానికి ఇనికొక దారి లేదు - అని శ్రీరంగనాథుని దివ్యసభలో శపథాన్ని చేశారు కదా. వీరి సంబంధాన్ని విడచి, వేఱొక రీతిలో ఉజ్జీవిస్తాము

ఎన్ను కణియనూర్ శిఱియాచ్చాన్ సచేలస్నానపూర్వకమాక శ్రీశడకోపనై తలైయిలే వైత్తు, ఎమ్బెరుమానారుడైయ అభిమానమే ఉత్తారకమ్; ఇత్తై యొళ్ళియ సంసారిచేతనర్క్కు వేఱు ఉజ్జీవిక్కైక్కు వళ్ళియిల్లై యెన్ను పెరుమాళ్ తిరువోలక్కిత్తిలే శపథమ్ పణ్ణినారిఱే. ఏతత్సంబంధత్తై విట్టు ప్రకారాంతరత్తాలే ఉజ్జీవిక్కిఱోమ్ ఎన్ఱిరుక్కుమ్ దుర్మానిక్కు యావదాత్మభావి సంసారమ్ అనువర్తిక్కుమ్. "మామాచార్యావతారత్వే యేషాం భక్తి ర్భవిష్యతి" ఎన్ను ఎమ్బెరుమాన్తాన్ అరుళిచ్చెయ్దానిఱే.

సర్వోపాయదరిద్రాణాం చేతనానాం వరాననే ! ।
మమాభిమానాత్ సర్వేషాం ముక్తి ర్భరుశరీరిణః ॥

ఎన్నుమ్ శొన్నానిఱే.

భగవత్సంబంధమ్ కులైయామల్ నిలైనిఱుత్తిక్కొళ్ళుమవనుక్కు ఎమ్బెరుమానారుడైయ సంబంధమిల్లా విడిల్ నిలై నిల్లాదిఱే. ఇవనుక్కు ప్రథమత్తిల్ భగవత్సంబంధన్దానుణ్డాకిఅదుమ్ భగవత్ప్రవణోజ్జీవనముణ్డానాలాయ్ న్ఱు.

అని తలచే దురభిమానాన్ని కలవారికి ఆత్మ ఉన్నంతవరకు సంసారం అనువర్తిస్తుంది. **"మమాచార్యావతారత్వే యేషాం భక్తి ర్భవిష్యతి"** (ఆచార్యరూపమైన నా అవతారంలో ఎవరికి భక్తి ఉంటుందో వారికే ఉజ్జీవనం ఉన్నది. మిగిలిన వారికి లేదు) అని భగవానుడే స్వయంగా పలికాడు కదా!

"అందమైన ముఖాన్ని కల్గినదానా ! వేఱు ఏ ఉపాయం లేని జీవులకు అందఱికి ఆచార్యులను శరీరంగా కల నా అభిమానంతోనే మోక్షం కల్గుతుంది"

అని కూడా అన్నాడు కదా!

భగవత్సంబంధం నశించకుండా, స్థిరంగా నిలుపుకొనేవానికి భగవద్రామానుజుల సంబంధం లేకపోతే అని నిలువదు కదా! జీవునకు మొదటగా భగవత్సంబంధం ఏర్పడడం కూడా భగవత్ప్రవణోజ్జీవనం కల్గినపుడే. అన్యశేషత్వాన్ని లేకుండా చేసికొని, భగవదనన్యార్హశేషత్వంద్వారా ఉజ్జీవనం కలిగేటట్లుగా చేయాలి. ఈ విధంగా ఉజ్జీవనానికి ఉపయుక్తం అయిన భగవదనన్యార్హశేషత్వం స్థిరంగా నిలిచి ఉండాలంటే అది, భాగవతపర్యంతంగా నిలిచి ఉండాలి కనుక, తదీయులలో అగ్రేసరులై, పరమ కారుణికులైన భగవద్రామానుజులకు దాసులై, వారి విషయంలో అనన్యార్హశేషత్వ సిద్ధిని కలవాడైన తరువాతే తదనన్యార్హశేషత్వ సంబంధంలో సిద్ధిని కలవాడు కాగలడు. అందువల్ల

అన్యశేషత్వతై క్కత్రిత్తుక్కొణ్డు భగవదనన్యార్హశేషత్వమ్ నిలైనిఱ్కుమ్పోదు తదీయపర్యంతమాయ్ నిఱ్కవేణ్డుకైయాలే, తదీయాగ్రేసరరాయ్, పరమకారుణికరాన ఎమ్బెరుమానారుక్కు అడిమై ప్పట్టు, ఏతదనన్యార్హశేషత్వసిద్ధియై యుడైయవనాయ్ అనన్తరమాయ్త్తు తదనన్యార్హశేషత్వసంబంధసిద్ధియై యుడైయవనావదు. ఆకైయాల్ ప్రథమపర్వనిష్ఠనుక్కుమ్ చరమగురువాన ఎమ్బెరుమానారుడైయ సంబంధమ్ అవశ్యమ్ వేణుమిఱే.

"భగవదనన్యార్హశేషత్వరూపసంబంధస్థైర్యాకాంక్షిణః చరమగురు రామానుజాచార్యసంబంధాభావే తత్సంబంధస్థైర్యసిద్ధి ర్న స్యాత్. అస్య చేతనస్య ప్రథమతో భగవత్సంబంధసద్భావే హి భగవత్ప్రవణోజ్జీవనసద్భావే సతి చేత్. తత్సిద్ధిరపి అన్యశేషత్వ నివృత్తిపూర్వక భగవదనన్యార్హ శేషత్వసద్భావే హి స్యాత్. ఏవ ముజ్జీవనోపయుక్త తదనన్యార్హశేషత్వసద్భావస్య. తదీయపర్యంతత్వ ఏవ సిద్ధత్వాత్, తదర్థం తదీయాగ్రేసరపరమకారుణిక రామానుజగురుసమాశ్రయణమ్ లబ్ధ్వా ఏతదనన్యార్హశేషత్వసంబంధయుక్త స్సన్ తదనంతరం ఖలు తదనన్యార్హశేషత్వ సిద్ధియుక్తో భవతి. అత ఏవ ప్రథమపర్వనిష్ఠస్యాపి చరమగురుపరమకారుణిక

ప్రథమపర్వనిష్ఠనకు కూడా (భగవానుడే ఉపాయం – ఉపేయమని తలచేవానికి కూడా) చరమగురువు అయిన భగవద్రామానుజుల సంబంధం తప్పక కావాలి.

భగవానునితో అనన్యార్హశేషత్వరూపమైన సంబంధం నిలచి ఉండాలని ఎవరైనా భావిస్తే, చరమగురువు అయిన భగవద్రామానుజులవారితో సంబంధాన్ని వారు కల్గి ఉండకపోతే ఆ భగవత్సంబంధం వారికి స్థిరంగా నిలవదు. ఈ జీవునివల్ల కొందఱిని భగవానునిపట్ల అభినివేశం కల్గి, ఉజ్జీవనం కల్గినపుడే ఇతనికి మునుముందుగా ఇతనికి భగవత్సంబంధం ఉన్నదని తెలియాలి. అందువల్ల ఇతడు కొందఱికి అన్యశేషత్వాన్ని తీర్చి, భగవానునితో అనన్యార్హశేషత్వాన్ని కల్గి ఉండేటట్లుగా చేసి, వారిని ఉజ్జీవింప చేయాలి. ఈ రీతిలో ఇతరులను ఉజ్జీవింపచేయడానికి తగిన భగవదనన్యార్హశేషత్వం స్థిరంగా నిలచి ఉండాలంటే ఇతడు భగవానుని దాసుల (భక్తుల) విషయంలోను శేషత్వం కల్గి ఉండాలి. అందువల్ల అచ్యుతుని దాసులలో గొప్పవారై, పరమకారుణికులైన భగవద్రామానుజులకు దాసుడై, వారికి అనన్యార్హశేషభూతుడైన తరువాతనే ఇతడు భగవానునకు అనన్యార్హశేషభూతుడు కాగలడు. అందుచేతనే ప్రథమపర్వం అయిన భగవానునిపట్ల ఊనికను కలవానికికూడా చరమగురువు, పరమకారుణికులు అయిన

రామానుజగురుచరణసమాశ్రయణ మవశ్యాపేక్షితమ్ భవతి" ఎన్ఱు జీయర్ అరుళిచ్చెయ్దారిఱే.

ఇప్పడి సర్వప్రకారత్తాలుమ్ ఉజ్జీవనేచ్ఛక్కాన సకలచేతనర్క్కుమ్ ఎమ్బెరుమానారుడైయ సంబంధత్తై వరున్దియుమ్, తదభిమాననిష్ఠరై త్రివిధకరణత్తాలుమ్ అనువర్త్తిత్తు ప్పెఱవేణుమిఱే. ఇని, ఎమ్బెరుమానారుడైయ అభిమానాంతర్భూత నాయిరుక్కుమ్ చరమాధికారిక్కు "గురుం ప్రకాశయే ద్ధీమాన్" (మోక్షసంహిత-14-50) ఎన్గిఱపడియే ఎమ్బెరుమానారుడైయ స్వరూపస్వభావవిశేషఙ్గళై "ఎణ్డిశైయు మఱియ వియమ్బుకేన్" (కణ్ణినుణ్-7) ఎన్ఱుమ్బుడి సార్వత్రికమాన ఎల్లారుమ్ అఱియుమ్బుడి ప్రసిద్ధమామ్బుడికొణ్డు వర్త్తిక్కవేణుమ్. ఇప్పడి సర్వప్రకారత్తాలుమ్ పరమకారుణికరాయ్, చరమగురువాన ఎమ్బెరుమానారుక్కు సర్వోత్తారకత్వమ్ కొళ్ళుమ్బొదు సర్వశబ్దత్తుక్కు సంకోచ మిల్లామైయాలే ఏతత్పూర్వ కాలీనరాన నాథయామునప్రభృతికళాన నమ్ పూర్వాచార్యర్కళుక్కుమ్ ఇవర్

శ్రీరామానుజుల శ్రీచరణాలను ఆశ్రయించడం తప్పక అపేక్షితం) అని నంజీయర్ పలికారు కదా !

ఈ రీతిలో అన్ని విధాలుగా ఉజ్జీవనం పొందాలనే కోరికను కల సకలచేతనులకు భగవద్రామానుజుల సంబంధాన్ని శ్రమపడి అయినా, భగవదభిమాననిష్ఠులను త్రికరణాత్మకంగా అనువర్తించి పొందాలికదా! ఇక, భగవద్రామానుజుల అభిమానంలో అంతర్భూతులై ఉండే చరమాధికారికి **"గురుం ప్రకాశయేత్ ధీమాన్", "మంత్రం యత్నేన గోపయేత్, అప్రకాశప్రకాశాభ్యాం క్షీయేతే సంపదాయుషీ"** (బుద్ధిమంతుడు ఆచార్యుని గొప్పతనాన్ని ప్రకటించాలి. మంత్రాన్ని బాగా ప్రయత్నించి అనధికారులవద్దనుండి మఱుగు పఱచాలి. ఆచార్యుని ప్రకటించకపోవడంవల్ల, మంత్రాన్ని వ్యక్తం చేయడంవల్ల క్రమంగా సంపద, ఆయుస్సు నశిస్తాయి) అనే రీతిలో భగవద్రామానుజుల స్వరూపస్వభావవిశేషాలను **"ఎణ్డిశైయుమ్ అఱియ వియమ్బుకేన్"** (ఎనిమిది దిక్కులు తెలిసేటట్లుగా వ్యాపింపజేస్తాను) అనే రీతిలో అంతటా అందఱు తెలిసేటట్లుగా ప్రసిద్ధం అయే రీతిలో ప్రవర్తించాలి. ఈ విధంగా అన్ని రీతులలో పరమకారుణికులై, చరమగురువైన భగవద్రామానుజులకు సర్వోత్తారకత్వాన్ని స్వీకరించేటపుడు, సర్వశబ్దానికి అర్థసంకోచం లేదు కనుక, వీరికి ముందు కాలానికి చెందిన నాథయామున ప్రభృతులైన మన పూర్వాచార్యులకు కూడా వీరు (శ్రీరామానుజులు) ఉత్తారకులు కావలసి వస్తుంది. ఆ విధంగా మనం గ్రహించినపుడు, అసంగతంగా తోస్తుంది. ఇదేమి? అని అంటే, ఆ విధంగా చెప్పరాదు.

ఉత్తారకరాక వేణ్డివరుమ్. అప్పడి నమ్ కొళ్ళుమళవిల్ అసంగతమాయ్ తోన్ఱుమ్. ఇదెన్? ఎన్నిల్, అప్పడి శొల్లప్పడాదు. నాథమునికళుక్కు నమ్మాళ్వార్ స్వప్నముఖేన భవిష్యదాచార్యరాన ఎమ్బెరుమానారుడైయ సంస్థానత్తై వకుత్తు క్కాట్టియరుళి, "ఇన్ద వ్యక్తి ఇరున్దపడి కణ్డీరే! ఇన్ద వ్యక్తియే ప్రపన్నకులాంతర్భూతరాన ఎల్లారుక్కుమ్ ఉత్తారకమాక పోక్కిఱదు" ఎన్ఱు అరుళిచ్చెయ్య, నాథమునికళ్ "నిత్యమాక ఇన్ద వ్యక్తియై సాక్షాత్కరిత్తుక్కొణ్డిరుక్కుమ్ విరకేదు?" ఎన్ఱు కేట్క, భవిష్యదాచార్యవిగ్రహత్తై ఉణ్డాక్కి, అన్ద విగ్రహత్తిలే ఒరు శక్తివిశేషత్తై అధిష్ఠిప్పిత్తు అవ్విగ్రహత్తై ప్రసాదిత్తు, "**'రామస్య దక్షిణో బాహుః' (రామ-అయో-34-12)** ఎన్గిఱపడియే ఇవ్యక్తియై నమక్కు అవయవమాక నినైత్తిరుమ్. ఇవ్యక్తియనాల్ నాట్టపట్ట శ్రీవైష్ణవశ్రీ కొళ్గుందవిట్టు శెల్లప్పోకిఱదు. ఇవ్వక్తియే ఉత్తారమాక ఉపదేశియుమ్" ఎన్ఱు సుస్పష్టమాక అరుళిచ్చెయ్కైయాలే, నాథమునికళ్ తొడక్కి ఇవ్వరుకుళ్ళ ఉయ్యక్కొణ్డార్, మణక్కాల్‌నమ్బి, ముదలాన నమ్ ఆచార్యర్కళ్ ఆళ్వార్ అనుమతిప్పడి నాథమునికళ్ సంప్రదాయ సిద్ధమాన ఇవ్వర్థత్తై ఉపదేశిత్తు, ప్పరమాచార్యప్రసాదలభ్ధమాన విగ్రహత్తైయుమ్ కాట్టిక్కొడుక్కైయాలే ఇవ్విడత్తిలే ఉత్తారకత్వత్తై అఱుదియిట్టు, తదేకనిష్ఠరాయ్ పోన్దార్కళ్. పెరియనమ్బితొడక్కమాన

నాథయామునులకు నమ్మాళ్వార్లు స్వప్నంద్వారా భవిష్యదాచార్యులైన భగవద్రామానుజుల రూపాన్ని చూపి, "ఈ వ్యక్తి ఉన్నా తీరును చూచారా? ఈ వ్యక్తియే ప్రపన్నకులానికి చెందిన అందఱికి ఉత్తారకులు కాగలరు" అని అనుగ్రహించగా, నాథమునులు "నిత్యంగా ఈ వ్యక్తిని దర్శించే ఉపాయం ఏది? అని ప్రశ్నించగా, భవిష్యదాచార్యవిశేషాన్ని అధిష్ఠింపజేసి, ఆ విగ్రహాన్ని ఇచ్చి – **" 'రామస్య దక్షిణో బాహుః'** (శ్రీరామునకు లక్ష్మణుడు కూడి భుజంవంటి వాడు) అనే రీతిలో ఈ వ్యక్తిని మనకు అంగభూతులుగా భావించండి. ఈ వ్యక్తిచేత ప్రతిష్ఠింపబడ్డ శ్రీవైష్ణశ్రీ అభివృద్ధి చెందుతుంది. ఈ వ్యక్తినే ఉపకారకులుగా ఉపదేశించండి" అని సుస్పష్టంగా చెప్పడంవల్ల నాథమునులనుండి ఈ వైపుకు ఉండే ఉయ్యక్కొణ్డార్, మణక్కాల్ నమ్బి మొదలైన మన ఆచార్యులు, ఆళ్వార్ల అనుమతికి అనుగుణంగా నాథమునుల సంప్రదాయసిద్ధమైన ఈ అర్థాన్ని ఉపదేశించి, పరమాచార్యుల (నమ్మాళ్వార్ల) అనుగ్రహంవల్ల లభించిన విగ్రహాన్ని చూపించడంచేత, ఇక్కడ (శ్రీరామానుజులలో) ఉత్తారకత్వాన్ని నిశ్చయించికొని, దానిలో నిష్ఠను కలవారయ్యారు. పెరియనంబి మొదలైన అయిదుగురు ఆచార్యులు తమకు ఉత్తారకత్వం లేనందువల్ల ఉపదేష్టృత్వరూపేణ వీరితో (రామానుజులతో) సంబంధాన్ని కలవారై, తమ తమ పుత్రులను భగవద్రామానుజుల శ్రీచరణాలు ఆశ్రయించేటట్లు చేసి, తద్ద్వారా

పంచాచార్యర్కళుమ్ తఙ్గళుక్కు ఉత్తారకత్వమిల్లామైయాలే ఉపదేష్టృత్వవ్యాజేన ఇవరోడు సంబంధముడైయరాయ్, తన్దామ్ కుమార్కళై ఎమ్బెరుమానార్ తిరువడి కళిలే ఆశ్రయిప్పిత్తు, అవ్వళ్వియాలే ఇవరుడైయ ఉత్తారకత్వత్తై వెళియిట్టార్కళ్. ఇన్ద శంకాపరిహారఙ్గళెల్లామ్ చరమోపాయసంగ్రహత్తిలే పరక్కచ్చొల్లుకైయాలే ఇఙ్గు వివరిక్క విలై. ఆకైయాలే సర్వోత్తారకరాక క్కుఱై యిలై. "పల్లుయర్క్కు విణ్ణిన్ తలై నిన్ఱు వీడళిప్పాన్ ఎమ్మిరామానుశన్" **(ఇరామానుశ-95)** ఎన్ఱుమ్, "ఉయర్కళెల్లామ్ ఉయ్దఱ్కుదవుమ్" **(ఇరామానుశ-18)** ఎన్ఱుమ్ సద్బుద్ధ చిరోపాసనాలబ్ధ సకలార్థఙ్గళైయు మఱిన్దు, సర్వజ్ఞరాన అముదనార్ ఇవరుడైయ సర్వోత్తారకత్వత్తై అరుళిచ్చెయ్దారిత్తే.

ఆకైయాల్ ఎమ్బెరుమానారుడైయ తిరువడికళే ఉజ్జీవనేచ్ఛక్కళాన అధికారికళుక్కు ప్రాప్యప్రాపకఙ్గళ్. "పేఱొన్ఱు మన్ఱిలై నిన్ శరణన్ఱి అప్పేఱళిత్తఱ్కు ఆఱొన్ఱు మిలై మన్ఱ చ్చరణన్ఱి" **(ఇరామానుశ-45)** ఎన్ఱిదువుమ్ అముదనార్తామే అరుళిచ్చెయ్దార్. "పేఱొన్ఱు మన్ఱిలై – ఆఱొన్ఱు మన్ఱిలై- ఎన్ఱు అన్యయోగవ్యవచ్ఛేదమ్ పణ్ణుకైయాలే తద్వ్యతిరిక్త విషయఙ్గళిలే ప్రాప్యత్వ-

---

శ్రీరామానుజుల ఉత్తారకత్వాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రశ్న, సమాధానాలను అన్నిటిని చరమోపాయసంగ్రహంలో వివరంగా చెప్పడంవల్ల ఇక్కడ వివరించలేదు. అందువల్ల శ్రీరామానుజులు సర్వోత్తారకులు కావడంలో లోటు లేదు. **"పల్లుయిర్‌క్కు విణ్ణిన్ తలైనిన్ఱు వీడళిప్పాన్ ఎమ్ ఇరామానుశన్"** అని, **"ఉయర్‌కళెల్లామ్ ఉయ్‌దఱ్కుతవుమ్"** అని సద్బుద్ధచిరోపాసనవల్ల పొందిన సకలార్థాలను చక్కగా తెలిసి, సర్వజ్ఞులైన అముదనార్ (శ్రీరంగామృతకవి) వీరి సర్వోత్తారకత్వాన్ని తెలిపారు కదా!

అందువల్ల భగవద్రామానుజుల శ్రీచరణాలే ఉజ్జీవనేచ్ఛను కలవారైన అధికారులకు ప్రాప్యప్రాపకాలు. **"పేఱొన్ఱు మన్ఱిలై నిన్ శరణన్ఱి అప్పేఱళిత్తఱ్కు ఆఱొన్ఱు మిలై మన్ఱ చ్చరణన్ఱి"** అని దీనినికూడా అముదనారే అనుగ్రహించారు. **"పేఱొన్ఱు మిలై – ఆఱొన్ఱు మిలై"** అని అంటూ అన్యయోగవ్యవచ్ఛేదం (ఇంకొకటి ప్రాప్యం కాదు ప్రాపకంకాదు) అనే నిశ్చయాన్ని చేసినందువల్ల శ్రీరామానుజుల శ్రీచరణాల కంటే వేఱయిన విషయాలలో ప్రాప్యత్వ – ప్రాపకత్వనిశ్చయం శ్రీరామానుజుల అభిమానంలో అంతర్భూతుడైనవానికి వీరి (రామానుజుల) ముఖకమలవికాసహేతువు కాగలదు తప్ప, కార్యకరం కాబోదు. "నాతో సంబంధాన్ని తెలిపినవారిపట్ల ఇతనికి ఇంత ప్రావణ్యం ఉన్నది కదా!" అని భగవద్రామానుజులకు ముఖం వికసిస్తుంది.

ప్రాపకత్వవ్యవసాయమానదు ఏతదభిమానాంతర్భూతనుక్కు ఏతన్ముఖకమల వికాసహేతువా మిత్తనై పోక్కి, కార్యకరత్వత్తిల్ పుకాదు. "నమ్ముడైయ సంబంధత్తై ఉణర్త్తినవర్కళ్పక్కల్ ఇవనుక్కు ఇత్తనై ప్రావణ్యముణ్డావదే !" ఎన్ను ఎమ్బెరుమానారుక్కు త్తిరుముకమ్ మలరుమాయ్త్తు.

"ఏతద్వ్యతిరిక్తవిషయప్రాప్యత్వప్రాపకత్వబుద్ధి రపి ఏతదభిమానాంతర్భూతానామ్ ఏతద్రామానుజగురుముఖకమలవిలాసహేతుకోటా వంతర్భూతా భవతి. న కార్యకరణకోటౌ. తదుత్పాదకోపయుక్త వ్యవసాయస్య తస్య తస్మిన్నేవ కృతత్వాత్" ఎన్నిఱే జీయర్ పణిక్కుమ్బడి.

శ్రీమల్లక్ష్మణయోగినోఽన్యగురుషు ప్రాప్యాదిభావాశ్రయా
బుద్ధిః తన్ముఖహర్షసంభవకరా విజ్ఞాయతే నాన్యథా ।
తస్మాత్తత్పదపంకజే భృశకరం పూర్వైః కృతత్వా దయం
సర్వేషా మపి ముక్తిదః కరుణయా రామానుజార్యో గురు ః ॥

ఎన్ను గురుగుణావళియిలే సోమాశియాణ్డాన్ అరుళిచ్చెయ్యుమ్బడి.

"భగవద్రామానుజులతో సంబంధాన్ని కల ఆచార్యులపట్ల ఒకడు "వీరే నాకు పరమప్రాప్యం, పరమప్రాపకం" – అనే నిశ్చయాన్ని కల్గి ఉండడం – శ్రీరామానుజుల అభిమానంలో ఒదిగి ఉన్న అతని విషయంలో "నా సంబంధాన్ని తెలియజేసినవారిపట్ల ఇతనికి ఇంత అభినివేశం కల్గిందే" అని శ్రీరామానుజుల ముఖకమలం వికసించడంలో కారణం అవుతుంది. అంతేకాని, ఆ ప్రాప్యప్రాపకత్వబుద్ధి కార్యకరణకోటిలోనికి – అంటే– మోక్షాన్ని ఇవ్వకలిగేవాటిలోనికి – అంతర్భవించదు. మోక్షఫలానికి తగిన ఉపాయంగాను, ప్రాప్యంగాను ఉండేవారు శ్రీరామానుజులే – అని నిశ్చయాన్ని పొందేటట్లుగా కదా ఇతడు తన ఆచార్యునిచేత అనుగ్రహింపబడ్డాడు" అని నంజీయర్ అనుగ్రహించారు.

"శ్రీమద్రామానుజాచార్యులవారి సంబంధాన్ని కల మిగిలిన ఆచార్యులపట్ల ఆయా ఆచార్యులకు చెందిన శిష్యులు ప్రాప్యప్రాపకబుద్ధిని కల్గి ఉండడం భగవద్రామానుజుల ముఖవికాసాన్ని కల్గించేదిగానే తెలియబడుతున్నది తప్ప, వేఱే రీతిలో కాదు. ఆ బుద్ధివల్ల మోక్షం కలుగదు. అందువల్ల పూర్వాచార్యులు అందఱు భగవద్రామానుజుల శ్రీచరణపద్మాలనే ప్రాప్యంగాను ప్రాపకంగాను విశ్వసించడంవల్ల ఆ శ్రీరామానుజాచార్యుల వారే అందఱికీ కరుణతో మోక్షాన్ని కల్గించేవారు" –

అని గురుగుణావళిలో సోమాశియాణ్డాన్ అనుగ్రహించారు.

ఎమ్బెరుమానారుడైయ అభిమానాంతర్భూతర్కళాన చరమాధికారికళుక్కు ఎమ్బెరుమానారుడైయ తిరుముఖమలర్త్తియే ప్రయోజనమాకైయాలే, తత్సిద్ధియానదు తద్వతిరిక్తగురువిషయఙ్గళిల్ ప్రాప్యత్వ– ప్రాపకత్వ వ్యవసాయత్తాలే సంభవిక్కుమాకిల్ ఎమ్బెరుమానార్ విషయత్తిల్ ప్రాప్యత్వవ్యవసాయమ్ వేణ్డువానేన్? ఎన్నిల్, అప్పడి చ్చొల్లవొణ్ణాదు. ఇన్ద చరమాధికారిక్కు ప్రాప్యభూతమాన ఎమ్బెరుమానారుడైయ ముఖోల్లాసమానదు పరోక్షమాయుమ్, అపరోక్షమాయుమ్ ఇరణ్డుపడిప్పట్టిరుక్కుమ్. ఇవ్విభూతియిలే పరోక్షమాయుమ్, నిత్యవిభూతియిలే అపరోక్షమాయిరుక్కుమ్. పరోక్షమాన ముఖవిలాసమ్ ఇరణ్డు వగైయాలే వరవేణుమ్. అదావదు– స్వానువృత్తియాలుమ్, స్వాభిమాననిష్ఠరాన తదీయానువృత్తియాలుమ్ సిద్ధిక్కవేణుమ్. ఇన్ద అనువృత్తిద్వయత్తినాలుమ్ ఎమ్బెరుమానారిడత్తిల్ పిఱక్కుమ్ ముఖోల్లాసమ్ అర్చావతారత్తిలేయాకైయాలే, అర్చావతారమ్ దాన్ తిరుప్పవళమ్ తిఱన్ద వార్త్తై అరుళిచ్చెయ్దల్, తిరుక్కణ్ గళాలే కుళిర నోక్కుదల్, తిరుక్కైకళాలే అణైత్తల్ శెయ్యక్కాణాయైయాలే అర్చావతారమాన ఎమ్బెరుమానారిడత్తిల్ పిఱక్కుమ్ ముఖోల్లాసమ్ ఏతదర్వాచీన రాన అస్మదాదికళుక్కెల్లామ్ పరోక్షసిద్ధమాయిరుక్కుమ్. తత్సమకాలవర్తికళాన ఆణ్డాన్, ఆళ్వాన్, ఎమ్బార్ తొడక్కమాన సజ్జనర్కళుమ్ ప్రత్యక్షమాక ప్పెఱలాయ్*నిన్ఱు*. తత్పూర్వకాలీనరాన

భగవద్రామానుజుల అభిమానంలో అంతర్భూతులైన చరమాధికారులకు ఆ రామానుజుల తిరుముఖవికాసమే ప్రయోజనం కనుక, ఆ వికాససిద్ధి, శ్రీరామానుజులకంటే వేఱయిన ఆచార్యులపట్ల ప్రాప్యప్రాపకత్వ నిశ్చయంవల్ల కల్గినట్లయితే ఇక, రామానుజుల విషయంలో ప్రాప్యత్వ – ప్రాపకత్వ నిశ్చయాన్ని కల్గి ఉండడం ఎందుకు ? అని అంటే, ఆ విధంగా చెప్పరాదు. ఈ చరమాధికారికి ప్రాప్యభూతం అయిన భగవద్రామానుజుల ముఖవికాసం పరోక్షం అని, అపరోక్షం అని రెండు విధాలుగా ఉంటుంది. ఈ విభూతిలో పరోక్షంగాను, నిత్యవిభూతిలో అపరోక్షంగాను ఉంటుంది. పరోక్షమైన వికాసం రెండు రీతులలో కలగాలి. అది ఏమంటే – స్వానువృత్తివల్ల, స్వాభిమాననిష్ఠులైన తదీయుల అనువృత్తివల్ల కలగాలి. ఈ రెండు విధాలైన అనువృత్తులవల్ల శ్రీరామానుజులకు కలిగే ముఖోల్లాసం అర్చావతారంలోనే కనుక, అర్చావతారం అనేది – నోఱు తెరచి మాటను మాటలాడడం కాని, కళ్ళతో చల్లగా చూడడంకాని, చేతులతో ఆలింగనం చేసి కోవడంకాని లేనందువల్ల, అర్చావతారం అయిన శ్రీరామానుజులకు కలిగే ముఖోల్లాసం వీరి కాలంకంటే తరువాతి కాలానికి చెందినవారైన మనకు అందఱికి పరోక్షసిద్ధమై ఉంటుంది వారి కాలంలోనే ఉన్న వారైన ఆణ్డాన్, ఆళ్వాన్, ఎమ్బార్ మొదలైన సజ్జనులు ప్రత్యక్షంగా

నాథమునిప్రభృతికళుమ్ పరోక్షమాక పెన్నార్కళే. నిత్యవిభూతియిలే అపరోక్షసిద్ధమాన ఎమ్బెరుమానారుడైయ ముళోల్లాసమ్ అస్మదాదికళ్ పెఱుమళ విల్లై- సంసారనివృత్తిపూర్వకమాక ఒరు దేశవిశేషత్తిలే పోయ్‌పెఱ వేణ్డుకైయాలే. సంసారోత్తారకత్వమ్ ఎమ్బెరుమానారుక్కే ఉళ్ళతొన్నాకైయాలే సంసారనివృత్త్యర్థమాక ఉత్తారకరాన ఎమ్బెరుమానారిడత్తిల్ ప్రాప్యత్వ - ప్రాపకత్వఙ్గళై అఱిదియిట్టు, తదేకనిష్ఠనాయిరుక్కవేణుమ్. ఇవ్వర్థఙ్గళై ఎల్లామ్ గురుప్రభావదీపికైయిలే పరక్క అరుళిచ్చెయ్‌దారితే- ఎమ్బెరు మానారుడైయ శిష్యప్రశిష్యరాన నలన్తిక‌ళ్ నారాయణదాసరుమ్. అదావదు-

"చరమగురురామానుజాచార్యాభిమానాంతర్భూతానాం చరమాధికారిణాం తన్ముళోల్లాసస్యైవ పరమప్రయోజనత్వాత్, తత్ప్రాప్తే రపి తదభిమాననిష్ఠ తదీయప్రాప్యత్వప్రాపకత్వవ్యవసాయబుద్ధిసిద్ధత్వాత్ రామానుజగురువిషయ ప్రాప్యత్వ ప్రాపకత్వాధ్యవసాయబుద్ధివైయర్థ్యమ్ స్యాదితి చేత్, తదుక్తి ర్న యుక్తా. అస్య చ చరమాధికారిణః ప్రాప్యభూతభగవద్రామానుజగురుముఖవికాసో॒ పి

పొందగలిగారు. శ్రీరామానుజులకు ముందున్న నాథమునులు మొదలైనవారుకూడా పరోక్షంగా పొందారుకదా. నిత్యవిభూతిలో అపరోక్షసిద్ధమైన (ప్రత్యక్షసిద్ధమైన) భగవద్రామానుజుల ముఖోల్లాసం మనవంటివారు పొందగల్గినది కాదు. సంసారనివృత్తి పూర్వకంగా పరమపదానికి పోయి పొందవలసి ఉన్నది కనుక, సంసారోత్తారకత్వం భగవద్రామానుజులకే ఉన్నది కనుక, సంసార నివృత్తికోసం ఉత్తారకులైన శ్రీరామానుజుల విషయంలో ప్రాప్యప్రాపకత్వాలను నిశ్చయించుకొని, తదేకనిష్ఠులై ఉండాలి. ఈ విషయాలను అన్నిటినీ గురుభావప్రదీపిక అనే గ్రంథంలో శ్రీరామానుజుల శిష్య ప్రశిష్యులైన నలన్తిక‌ళ్ నారాయణదాసర్ అనే ఆచార్యులు. విశదంగా అనుగ్రహించారు కదా. అది ఏ విధంగా అంటే -

"చరమగురువు అయిన శ్రీరామానుజాచార్యులవారి అభిమానంలో ఒదిగి ఉండే చరమపర్వనిష్ఠులకు ఆ రామానుజుల ముఖవికాసమే పరమప్రయోజనం కనుక, వారి అభిమానంలో ఒదిగి ఉండే ఒక ఆచార్యులపట్ల - "వీరే మనకు ప్రాప్యం, ప్రాపకంకూడా" అనే నిశ్చయంతో ఆ వికాసం సిద్ధించడంవల్ల, శ్రీరామానుజుల విషయంలో "వీరే ప్రాప్యం, ప్రాపకం కూడా కాగలరు" అనే నిశ్చయాన్ని పొందవలసిన పని లేదు కదా! అని అంటే, ఆ విధంగా పల్కడం సరికాదు. ఈ చరమాధికారికి ప్రాప్యమైన శ్రీరామానుజుల ముఖవికాసం రెండు విభూతులలో వారు నివసించడాన్నిబట్టి. ప్రత్యక్షం అని, పరోక్షం

విభూతిద్వయవాసభేదేన పరోక్షాపరోక్షరూప ద్వైవిధ్యయుక్తో భవతి. తత్ర ప్రథమోపాత్తపరోక్షముళోల్లాసః మార్గద్వయేన ఉపగత స్స్యాత్ -స్వానువర్తనేన, స్వాభిమాననిష్ఠతదీయానువర్తనేన చ. ఏతదనువర్తనద్వయేన రామానుజ గురూత్పద్యమానముళోల్లాసస్యార్చావతారజన్యత్వాత్, అర్చావతారస్యాపి ఆలోకాలాపాలింగనాదికరణాక్షమత్వాత్ అర్చావతారభూతరామానుజార్య ముళోల్లాసః తదర్వాచీనాస్మదాదిచరమాధికారిణాం పరోక్షసిద్ధ ఏవ స్యాత్. తత్సమకాలవర్తినాం దాశరథి- శ్రీవత్సాంకమిశ్ర -తత్సానుభట్టారక గోవింద కురుకేశప్రభృతీనాం తేన సహావస్థితత్వాత్ అపరిమితాచింత్య సుకృతవిశేషభాజాం తేషాం గురుజనానాం తస్య పరమకారుణికస్య, పరమోదారభావస్య, అపరిమితా నవధికాతిశయాశ్రితవాత్సల్యసౌశీల్యమహాగుణ సాగరస్య, అచింత్యదివ్యజ్ఞాన భక్తివైరాగ్యరాశేః, అపరిచ్ఛిన్నమాహాత్మ్యస్య, విమలవిశదశమదమాద్యాత్మ గుణగణాకరస్య, నిరంతరనిఖిలగురుజన నివహస మాశ్రయణీయనిజచరణకమల యుగళస్య, నిత్యనిరవద్య భగవదనుభవాతిశయ జనితనిరతిశయానంద సందోహామృతసాగరాంతర్నిమగ్న సర్వావయవస్య, అఖిల జగత్పరమగురోః,

---

అని రెండు విధాలుగా ఉంటుంది. వాటిలో మొదటి చెప్పబడ్డ అప్రత్యక్షమైన ముఖవికాసం తమ కైంకర్యంతో ఏర్పడేది అని, తమ అభిమానంలో ఒదిగి ఉండేవారి కైంకర్యంతో ఏర్పడేది అని- రెండు విధాలుగా ఉంటుంది. ఈ రెండు కైంకర్యాలతోను శ్రీరామానుజాచార్యులవారికి కలిగే ముఖవికాసం అర్చావతారంలో కలిగేది కనుక, అర్చావతారంలో చల్లగా కటాక్షించడం, నోరు తెఱచి పల్కడం, ఆలింగనం చేసికోవడం కన్పించనందువల్ల ఈ శ్రీరామానుజుల ముఖవికాసం వారికి అనంతరకాలంలో జన్మించిన మనవంటి చరమపర్వనిష్ఠులకు అప్రత్యక్షంగానే ఉంటుంది. వారితో సమకాలంలో జీవించిన ముదలియాణ్డాన్, కూరత్తాళ్వాన్, వారి కుమారులైన భట్టర్, ఎమ్బార్, తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్ మొదలైనవారు ఈ విధంగా సమకాలంలో జీవించినందువల్ల, అంతు లేనిది, భావించడానికి అరుదైనది అయిన పుణ్యాన్ని కలవారైన ఆ ఆచార్యులకుపరమకారుణికులు, పరమోదారమైన భావాన్ని కలవారు, అపరిమితమైన, అనవధికమైన ఆశ్రితవాత్సల్యం, సౌశీల్యం అనే గొప్ప గుణాలకు ఆశ్రయమైన సాగరంవంటివారు, భావించడానికి సాధ్యం కాని దివ్యమైన జ్ఞానంయొక్క, భక్తివైరాగ్యాల యొక్క రూపమైనవారు, ఇంతటిది ఇటువంటిది అని పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని

అస్మత్కులనాథభూతస్య, అస్మత్స్వామినః, అస్మన్నిరుపాధికశేషిణః అశరణ్యశరణ్యస్య, ప్రపన్నజనహృదయపంకేరుహహంసాయమానస్య భగవతః శ్రీమద్రామానుజగురోః అపరిమిత నిర్మలగంభీర జలాశయమధ్యోత్పన్నసుమృష్టనాళ మిహిరతరుణకిరణని కర విలసితపుండరీక దళామలాయతేక్షణముఖోల్లాసః, కరతలనిహితసువృత్తామ లామలకవత్ ప్రత్యక్షసిద్ధో బభూవ. తత్పూర్వకాలీన రామమిశ్ర పుండరీకనయన నాథమునిప్రభృతీ నామపి పరోక్షసిద్ధ ఏవాభవత్. అథ పునః నిత్యవిభూతౌ అపరోక్షసిద్ధ భగవద్రామానుజగురుముఖోల్లాసే అస్మదాదిభి ర్లబ్ధవ్యే సంసారనివృత్తి పూర్వకం ప్రాప్యదేశభూతశ్రీవైకుంఠదివ్యనగరమ్ ఉపగమ్య తస్య లబ్ధత్వాత్ సంసారోత్తారకత్వస్యాపి అస్మిన్ రామానుజగురా వేవ అసాధారణత్వేన వ్యవస్థితత్వాత్, సంసారనివృత్యర్థం సర్వోత్తారకరామానుజగురౌ ప్రాప్యప్రాపకత్వద్వయ మపి నిశ్చిత్య,

---

మాహాత్మ్యాన్ని కలవారు, విమలమైన, విశదమైన శమం, దమం మొదలైన ఆత్మగుణగణాలకు ఆశ్రయమైనవారు, నిరంతరం సకల గురుజనసమూహానికి ఆశ్రయించదగిన తమ చరణకమలయుగాన్ని కలవారు, నిత్యమైన, దోషరహితమైన భగవదనుభవాతిశయంవల్ల కల్గిన నిరతిశయమైన ఆనందసందోహమనే అమృతసాగరం లోపల పూర్తిగా మునిగిన సకల అవయవాలను కలవారు, అఖిలజగత్తుకు పరమగురువు, అస్మత్కులనాథులు, మనకు స్వామి, మనకు నిరుపాధిక శేషి, అశరణ్య శరణ్యులు, ప్రపన్నహృదయ పద్మంలో హంసవంటివారు అయిన భగవద్రామానుజాచార్యులవారి అపరిమితమైనది, దోషరహితమైనది, చాలా లోతయినది అయిన జలాశయంలో మధ్యలో పుట్టినది, మంచి బలమైన కాడను కల్గినది, సూర్యుని ఉదయకిరణాల సమూహంచేత వికసించినది అయిన తామరపూవుయొక్క దళాలవలె అమలమై, విశాలమై వెలిగే తిరునేత్రాలను కల ముఖంలో వికాసం– అరచేతిలో పెట్టిన గుండ్రని ఉసిరికపండువలె ప్రత్యక్షసిద్ధం. (ప్రత్యక్షంగా దర్శించడానికి వీలయినది) భగవద్రామానుజులకు ముందున్న కాలంలో జీవించిన మణక్కాల్ నమ్బి, ఉయ్యక్కొణ్డార్, నాథమునులు మొదలైనవారికికూడా ఆ ముఖవికాసం పరోక్షసిద్ధమే అయినది. ఇక, నిత్యవిభూతిలో ప్రత్యక్షంగా భగవద్రామానుజుల ముఖవికాసాన్ని మనం పొందాలని అనుకుంటే, సంసారసంబంధం తీరి, ప్రాప్యభూమి అయిన శ్రీవైకుంఠదివ్యనగరాన్ని చేరి, ఆ ముఖవికాసాన్ని దర్శించవలసి ఉన్నది కనుక, సంసారంలోనుండి తీరాన్ని చేర్చే ఉత్తారకత్వం ఈ భగవద్రామానుజు చార్యులవారికి ఒక్కరికే ఉన్నది (అసాధారణమైనది) కనుక చరమాధికారులు సర్వోత్తారకులైన శ్రీరామానుజాచార్యులవారి విషయంలోనే ప్రాప్యత్వ ప్రాపకత్వాలను రెంటిండిని

తదేకనిష్ఠావతా భూత్వా చరమాధికారిణా స్థాతవ్యం భవతి" ఎన్ను అరుళిచ్చెయ్ దారితే.

నిష్కృష్టసత్వాత్మకమాయ్, పంచోపనిషణ్మయమాయ్, అజ్ఞానతమోలేశముమ్ నదైయాడుకైక్కు ఇడ మిల్లాద నిత్యవిభూతియిల్ సర్వోపాధివినిర్ముక్తరాయ్ నిష్కృష్టధర్మభూత జ్ఞానానందస్వరూపరాయ్, భగవదాయత్తాత్మనత్తాస్థితి ప్రవృత్తిభేదజ్ఞై యుదైయరాయ్, అప్రాకృతదివ్యమంగళవిగ్రహయుక్తరాయ్, భగవదనుభవజనిత నిరవధికానందయుక్తరాయ్, "నిరంజనః పరమం సామ్య ముపైతి" (ముండక-3-1-3) ఎన్గిఱపడియే ఎమ్బెరుమానోడు పరమసామ్య పత్తియై పెఱ్ఱ ఎల్లారుమ్ నిత్యపరిపూర్ణరాయిరుక్కిఱ దశైయిలే శిష్యాచార్యవిభాగ ముణ్డాయ్, తత్తత్కార్యజ్ఞకుమ్ నడక్కుమ్బడి ఎజ్గనే ? ఎన్నిల్, అజ్గుమ్ నడక్కుమ్. ఎల్లార్క్కుమ్ భగవదనన్యార్హశేషత్వమ్ అవిశిష్టమ్ ఎన్ను మిడత్తిల్ సంకోచ మిల్లైయిఱే.

నిశ్చయించుకొని, ఆ నిశ్చయంలోనే నిష్ఠను కలవారై ఉండాలి.)– అని అనుగ్రహించారు కదా !

నిష్కృష్టమైన సత్త్వగుణంయొక్క రూపమైనది, పంచోపనిషణ్మయమైనది, అజ్ఞానతమోలేశం అయినా ప్రవర్తించడానికి అవకాశం లేని నిత్యవిభూతిలో అన్నివిధాలైన ఉపాధులనుండి విముక్తులై, నిష్కృష్టమైన ధర్మభూతజ్ఞానాన్ని, ఆనందాన్ని స్వరూపంగా కలవారై, భగవానుని అధీనంలో ఉండే తమయొక్క సత్త – స్థితి – ప్రవృత్తుల భేదాలను కలవారై, అప్రాకృతమైన దివ్యమంగళవిగ్రహంతో కూడినవారై, భగవదనుభవంవల్ల కల్గిన నిరవధికమైన ఆనందంతో కూడినవారై, **"తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్య ముపైతి"** (పరమపురుషుని సాక్షాత్కారం పొందగానే బ్రహ్మజ్ఞుడని పుణ్యపాపాలను వీడి, ప్రకృతిసంబంధం లేనివాడై, పురుషోత్తమునితో గొప్ప సామ్యాన్ని పొందుతున్నాడు) అనే రీతిలో భగవానునితో పరమసామ్యాన్ని పొంది, అందఱు నిత్యపరిపూర్ణులై ఉండే దశలో శిష్యాచార్యవిభాగం ఉండడం, వాటికి సంబంధించిన కార్యాలు ప్రవర్తించడం ఏ విధంగా సాధ్యం? – అని అంటే, అక్కడ (పరమపదంలోకూడా) అవి నడుస్తాయి. అందఱికీ భగవదనన్యార్హశేషత్వం (సాధారణం) అవిశిష్టం అనే విషయంలో సంకోచం లేదుకదా! ఈ విభూతిలోవలె ఒకరు ఉద్బోధించినపుడు స్ఫుటంగా తెలిసికోవడం, తెలుపనపుడు స్వరూపజ్ఞానం లేకుండాపోవడం–అనే ఆకారం అక్కడ లేదుకదా! అందువల్ల ఆ విభూతిలో ఆత్మస్వరూపం స్ఫురించేటపుడు అంతా భగవదనన్యార్హ శేషమని తోచి, అది తదీయపర్యంతం కాకపోతే స్థైర్యసిద్ధి కలుగదు. కనుక,

ఇవ్విభూతియిట్లోలే ఒరువన్ ఉణర్త్తిన పోదు తెళియ అతిన్దుమ్, ఉణర్త్తాదపోదు స్వరూపజ్ఞానమ్ ఇల్లైయాయుమ్ పోరుకిఱ అకారమ్ అఙ్గిల్లైయిఱే. ఆకైయాల్, అవ్విభూతియిల్ ఆత్మస్వరూపమ్ తోన్ఱుమ్పోదెల్లామ్ భగవదనన్యార్హ శేషమాయ్ తోన్ఱుం, అదుదాన్ తదీయపర్యంతమాకావిడిల్ స్థైర్యసిద్ధిప్పెఱుతాకై యాలే ముదలడియిలే నిత్రై యన్టిక్కే తదీయపర్యంతమ్ శెన్ఱు, స్వరూప మానదు మఱువన్ఱ తదీయానన్యార్హశేషమాయ్ తోన్ఱుమ్. ఇప్పడి యిరుక్కిఱ తదీయనన్యార్హశేషత్వ స్వరూపమానదు "నాకించిత్ కుర్వతః శేషత్వమ్, అంకిచిత్కరస్య శేషత్వానుపపత్తిః" (మీమాంసక వాక్యమ్) ఎన్గిఱపడియే కించిత్కారాభావత్తిల్ సత్తై పెఱుదాకైయాల్ తన్సిద్ధ్యర్థమాక తదీయపర్యంతమ్ శేషవృత్తి పణ్ణిప్పోరవేణుమ్.

నను, "భగవద్వ్యతిరిక్తసకలజీవాత్మాక్కళుక్కుమ్ తదీయశేషత్వమ్ స్వరూపమ్, తత్సిద్ధిః తదీయకించిత్కారత్తాలే యుణ్డాకవేణుమ్ ఎన్ఱు కొళ్ళవేణుమాకిల్, అప్పోదు కించిత్కరిప్పార్ శిలరుమ్, కించిత్కారప్రతిసంబంధికళ్ శిలరు మాకైయాల్, ఇవర్కళుక్కుమ్ స్వరూపమ్ తదీయశేషత్వమాయ్ తత్సిద్ధ్యర్థమ్ తదీయకించిత్కారమ్

ప్రథమపర్వంలోనే నిలచి ఉండడం కాకుండా, తదీయపర్యంతంగా సాగి, స్వరూపం మచ్చ లేనిదిగా అయినపుడు తదీయానన్యార్హశేషంగా స్ఫురిస్తుంది. ఈ విధంగా ఉండే తదీయానన్యార్హశేషత్వస్వరూపం – **"నాకించిత్ కుర్వతః శేషత్వమ్"** (కైంకర్యం చేయనివారికి శేషత్వం లేదు), **"అంకిచిత్కరస్య శేషత్వానుపపత్తిః"** (ఏ కైంకర్యమూ చేయనివానికి శేషత్వం సిద్ధించదు) అనే రీతిలో కించిత్కారం (కైంకర్యం) చేయకపోతే సత్తను పొందడం కనుక. అది సిద్ధంచడం కోసం తదీయపర్యంతం శేషవృత్తిని చేయాలి.

అయితే, "భగవానుడుతప్ప మిగిలిన జీవులందఱికి తదీయశేషత్వం స్వరూపం. అది తదీయకైంకర్యంతో కలగాలి – అని గ్రహించాలంటే అపుడు కైంకర్యం చేసేవారు కొందఱు ఆ కించిత్కారానికి ప్రతిసంబంధుల కొందఱు కనుక, వీరికికూడా (కించిత్కరింప బడేవారి) స్వరూపం తదీయశేషత్వమే కనుక, అది సిద్ధించడంకోసం తదీయకించిత్కారాన్ని చేయవలసి ఉంటుంది. అపుడు వేఱుగా కొందఱు ప్రతిసంబంధులను అంగీకరించవలసి ఉంటుంది. వారి (ప్రతిసంబంధుల) స్వరూపాన్ని చూస్తే, ఆ రీతిలోనే కొందఱు ప్రతిసంబంధులను వారుకల్గి ఉండాలి. ఇక, కించిత్కరించేవారే కించిత్కారానికి ప్రతిసంబంధులై, కైంకర్య ప్రతిసంబంధులే కించిత్కారాన్ని చేసేవారై కావలసివస్తుంది కనుక అన్యోన్యాశ్రయదోషం, అనవస్థ ఏర్పడుతుంది కదా? అని అంటే, ఆ విధంగా చెప్పరాదు. **"కైంకర్యనిత్యనిరతైః భవదేకభోగైః నిత్యై రనుక్షణనవీనరసార్ద్రభావైః,**

పణ్ణవేణ్డి వరుమ్. అప్పోదు వేఱే శిల ప్రతిసంబంధికళై అంగీకరిక్కవేణుమ్. అవర్కళ్ స్వరూపత్తై ప్పార్త్తాల్ అవ్వళవాలే శిలప్రతిసంబంధికళ్ వరవేణుమ్. ఇని, కించిత్కర్తాక్కళే ప్రతిసంబంధికళాయ్, ప్రతిసంబంధికళే కించిత్కర్తాక్కళాకైయాల్ అన్యోన్యాశ్రయదోషముమ్, అనవస్థైయుమ్ ప్రసఙ్గిక్కుమే! ఎన్నిల్, అప్పడి శొల్ల వొణ్ణాదు. "నిత్యాభివాంఛితపరస్పరనీచభావైః" (శ్రీవైకుంఠస్తవం-77) ఎన్గిఱపడియే ఎల్లోర్క్కుమ్ స్వరూపమ్ తదీయశేషత్వ మాయ్త్తు. తానుమ్ తదీయశేషత్వవృత్తియాలే నిలై నిఱ్ఱ వేణుమాకైయాలే ఎల్లారుమ్ స్వరూపత్తై త్తవిర్త్తిరుక్కుమళవిల్ ప్రతిసంబంధికళిల్లామైయాలే శేషవృత్త్వభావ ప్రయుక్తమాన స్వరూపసంకోచత్తుక్కిడ మాకైయాలే శిల తదీయర్ శిల తదీయరై శేషియాక వరిత్తు తద్విషయత్తిలే కించిత్కరిక్కవేణుమ్. అవర్కళుమ్ తఙ్గళ్ స్వరూపత్తై ప్పారామల్ ఇవర్కళ్ ముఖమలర్త్తియై ప్రయోజనమాక క్కొణ్డు ఇవర్కళ్ పణ్ణుకిఱ కించిత్కారత్తై అంగీకరిక్కవేణుమ్. తాఙ్గళుమ్ తఙ్గళ్ శేషత్వస్వరూపమాన నైచ్యత్తై మున్నిట్టు అవర్కళై శేషియాక వరిత్తు తద్విషయకించిత్కారత్తాలే స్వరూపసిద్ధి పెఱవేణుమ్. ఆకైయాల్ పరస్పరశేషవృత్తిప్రయుక్తమాన నీచభావత్తై ప్రార్థిత్తు ప్పెఱుకిఱ

నిత్యాభివాంఛితపరస్పరనీచభావైః మద్దేవతైః పరిజనైః తవ సంగసీయ" (కైంకర్యంలో నిత్యం ఆసక్తిని కలవారు, అనన్యభోగ్యత్వస్వరూపంలో స్థిరమైన నిష్ఠను కలవారు, నిత్యసిద్ధులు, ప్రతిక్షణం నూతనంగా స్ఫురించే భగవదనుభవంలోని రుచిచేత కఱగిన మనస్సును కలవారు, భాగవతుల మధ్య పరస్పరం శేషత్వాన్నే ఎల్లప్పుడు కోరేవారు, నాకు దైవాలుగా కీర్తించదగివారు, నీ దాసులు అయిన నిత్యసూరులతో కలసి ఉండి ఉజ్జీవిస్తాను) అనే రీతిలో అందఱికి స్వరూపం తదీయశేషత్వమే. అదికూడా తదీయశేషత్వరూపమైన వృత్తిచేత స్థిరంగా నిలచి ఉండాలి కనుక, అందఱు స్వరూపాన్ని కోల్పోయినపుడు కైంకర్య ప్రతిసంబంధులు అనేవారు లేనందువల్ల శేషవృత్తి అనేది ఉండదు. కనుక, స్వరూపసంకోచానికి అవకాశం కల్గుతుంది కనుక, కొందఱు భగవద్భక్తులు మఱికొందఱు భగవద్భక్తులను శేషిగా వరించి, వారి విషయంలో కైంకర్యాన్ని చేయాలి. వారు (కైంకర్యం చేయబడేవారు) కూడా తమ స్వరూపాన్ని గమనించకుండా, వీరి ముఖవికాసమే ప్రయోజనంగా గ్రహించి, వీరు చేసే కించిత్కారాన్ని అంగీకరించాలి. తాముకూడా తమ శేషత్వస్వరూపమైన నైచ్యాన్ని పురస్కరించుకొని, వారిని శేషిగా స్వీకరించి, వారి విషయంలో కైంకర్యాన్ని చేయడంద్వారా స్వరూపసిద్ధిని పొందాలి. అందువల్ల పరస్పరశేషవృత్తిప్రయుక్తమైన నీచభావాన్ని ప్రార్థించి పొందే చోటు

ఇదమాకైయాలే, స్వరూపత్తోపాది స్వరూపానుబంధియాన పరస్పరనైచ్య ప్రార్థనైయుమ్ అంగమాకనడక్కు మెన్నిట్టు, కించిత్కర్తాక్కళ్ ప్రతిసంబంధికళుమ్, ప్రతిసంబంధికళ్ కించిత్కర్తాక్కళా మిదత్తిల్ కు*ర్*ర మిలై. ఇప్పది స్వరూపమ్ ఎల్లార్క్కుమ్ ఒత్తిరున్దదేయాకిలుమ్ అస్పష్ట సంసారగంధరాన నిత్యసూరికళిల్ తలైవరాన అనంతగరుడవిష్వక్సేనప్రభృతికళుక్కు ప్రాధాన్యమ్ కొణ్డాట్పోలే, నిరస్తసంసారసంబంధరాన ముక్తవర్గత్తిలే నమ్ ఆచార్యర్కళిలే శిలరుక్కు ప్రాధాన్యమ్ కొళ్ళవేణుమ్. అదావదు – గురుపరంపరై. అత్తాలే యుణ్డో ? ఎన్నిల్, **"పరాంకుశాద్యై ర్భక్తై రప్యాచార్యై స్సముపస్థితమ్"** ఎన్నిఱే అభియుక్తర్ వచనమ్. ఇప్పడిప్పట్టిరుక్కిఱ నాయకక్కళ్పోలిఱే నమ్ కులనాథరాన ఎమ్బెరుమానార్. ఇప్పది ఉభయవిభూతివర్గత్తుక్కుమ్ ఔజ్జ్వల్యకరరాన ఎమ్బెరుమానార్ పక్కల్ అఙ్గు విశేషప్రతిపత్తి నడక్కవేణుమ్. ఇవరుడైయ అభిమానమ్ కొణ్డు సంసార నివృత్తిపూర్వకమాక ప్రాప్యభూమియిలే అవనుక్కు తద్విషయత్తిలే అఙ్గుమ్ విశేషప్రతిపత్తియుడనే అశేషశేషవృత్తికళైయుమ్ పణ్ణి, అవ్వ*ర్*ియాలే తన్ముళ్ళోల్లాస మాన ప్రాప్యత్తై పెఱుకై స్వరూపమిఱే. ఇఙ్గిరుక్కుమ్ నాళ్ అపరోక్షసిద్ధమాన ఎమ్బెరుమానారుడైయ ముళ్ళోల్లాసమ్ పెఱాద అవ్వ*ర్*వెల్లామ్ అవ్విభూతియిలే

కనుక, స్వరూపంతోపాటు, స్వరూపానుబంధి అయిన పరస్పరనైచ్యప్రార్థనకూడా తదంగంగా ప్రవర్తిస్తుందని తలచి, కించిత్కారం చేసేవారు కైంకర్యప్రతిసంబంధులై, కైంకర్యప్రతిసంబంధులు కైంకర్యాన్ని చేసేవారుగా కావడంలో దోషం లేదు. ఈ విధమైన స్వరూపం అందఱికీ సమానమే అయినా, సంసారసంబంధం ఏ మాత్రం లేని నిత్యసూరులలో గొప్పవారైన అనంతగరుడవిష్వక్సేనాథులకు ప్రాధాన్యం గ్రహించినట్లే, సంసారసంబంధం తీరిన ముక్తవర్గంలో మన ఆచార్యులలో కొందఱికి ప్రాధాన్యాన్ని గ్రహించాలి. అంటే – గురుపరంపర – అని అర్థం. ఆ విధంగా ఉన్నదా ? అని అంటే, **"పరాంకుశాద్యై ర్భక్తై రప్యాచార్యైః సముపస్థితమ్"** (భక్తులైన పరాంకుశులు మొదలైన ఆచార్యులతో కూడిన పరమపదనాథుని) అని కదా అభియుక్తుల వచనం. ఈ విధంగా ఉండే, నాయకరత్నంవలెకదా మనకు కులనాథులైన భగవద్రామానుజులున్నారు. ఈ రీతిలో ఉభయవిభూతివర్గానికి ఔజ్జ్వల్యాన్ని కల్గించే భగవద్రామానుజులపట్ల అక్కడ విశేషప్రతిపత్తి ప్రవర్తించాలి. వీరి అభిమానాన్ని పొంది సంసారనివృత్తిపూర్వకంగా ప్రాప్యభూమిలో (పరమపదంలో) ఇతనికి కల్గిన తద్విషయంలో (శ్రీరామానుజుల విషయంలో) అక్కడ విశేషప్రత్తితో సమస్తకైంకర్యాలను చేసి, తద్ద్వారా తన్ముళ్ళోల్లాసాన్ని

తద్విషయాశేషశేషవృత్తికరణజన్యమాన ముళ్ళోల్లాస రూపప్రాప్యలాభత్తాలే తీర పెఱవేణుమ్.

ఇప్పది సర్వప్రకారత్తాలుమ్ నిత్యవిభూతియోడు లీలావిభూతియోడు వాశియఱ ఉభయవిభూతి విశేషప్రతిపత్తిక్కు విషయమాన ఎమ్బెరుమానారిడత్తిలే పే*ర్*రుక్కుడలాక ఉత్తారకత్వత్తై అఱుదియిట్టు తద్విషయత్తిల్ అగతినిష్ఠనాయ్, ఎమ్బెరుమానారుడైయ తిరువడికళే ప్రాప్యప్రాపకముమాక అధ్యవసిత్తు, తదభిమానాంతర్భూతనాయిరుక్కుమ్ చరమాధికారిక్కు యావచ్ఛరీరపాతమ్ ఎమ్బెరుమానాయిరుడైయ గుణానుసంధానముమ్, ఏతద్గుణానుసంధానరహిత దుష్ప్రకృతికళుడన్ సహవాసనివృత్తియుమ్, సహభోజననివృత్తియుమ్, ఏతదభిమానాంతర్భూతరాన చరమాధికారివిషయత్తిల్ ప్రావణ్యముమ్, తత్సహవాసముమ్, తత్సంభాషణముమ్, తత్పాదతీర్థస్వీకారముమ్, **"తదుచ్ఛిష్టం సుపావనమ్"** (విహగేంద్రసంహిత) ఎన్నుమ్బడియాన తళికైప్రసాద స్వీకారముమ్, తత్సహవాసత్తుడన్ కాలక్షేపముమ్ అనవరత ముణ్డుమ్బడి సర్వోత్తారకరాన

పొందలేని ఆ నష్టం అంతా ఆ విభూతిలో తద్విషయంలో అశేషమైనశేషవృత్తిని చేయడంవల్ల కలిగే ముళ్ళోల్లాసరూపమైన ప్రాప్యాన్ని పొందడంద్వారా తీర్చుకోవాలి.

ఈ విధంగా అన్ని విధాలుగాను నిత్యవిభూతితో పాటు, లీలావిభూతితో పాటు తేడా లేకుండా, ఉభయవిభూతులలో విశేషమైన గౌరవానికి విషయమైన భగవద్రామానుజుల విషయంలో ప్రాప్యానికి తగినట్లుగా ఉత్తారకత్వాన్ని నిశ్చయించుకొని, ఆ రామానుజుల విషయంలో వారు తప్ప ఇంకొక గతి లేదనే నిష్ఠను కలవాడై, భగవద్రామానుజుల శ్రీచరణాలే ప్రాప్యం, ప్రాపకం అని నిశ్చయించుకొని, వారి అభిమానంలో ఒదిగి ఉండే చరమాధికారికి శరీరం పతనం చెందేవరకు శ్రీరామానుజుల గుణానుసంధానం, వీరి గుణానుసంధానం లేని దుర్మార్గులతో సహసాన్ని విరమించుకోవడం, వారితో కలిసి భోజనం చేయకపోవడం, శ్రీరామానుజుల అభిమానంలో అంతర్భూతులైన చరమాధికారుల విషయంలో అత్యంతం ఆదరం, వారితో సహవాసం, వారితో సంభాషణం, వారి శ్రీపాదతీర్థస్వీకారం, **"నారాయణైకనిష్ఠస్య యా యా వృత్తిః తదర్చనమ్, యో యో జల్ప స జపః తత్ ధ్యానం యన్నిరీక్షణమ్, తత్పాదాంబ్వతులం తీర్థం తదుచ్ఛిష్టం సుపావనమ్, తదుక్తిమాత్రం మంత్రాగ్ర్యం తత్స్పృష్ట మఖిలం శుచి"** (నారాయణునే ప్రాప్యప్రాపకంగా గ్రహించినవాడు ఏ యే కార్యాలను చేస్తాడో అది

ఎమ్బెరుమానార్ తిరుమున్బే నిత్యమాక ప్రార్థిత్తుక్కొణ్డు, త్రివిధకరణత్తాలుమ్ తదీయవిషయత్తిల్ పరపరసమృద్ధ్యైక ప్రయోజనబుద్ధియుడన్ స్వరూపానుగుణమాక మున్నడి పార్త్తు వర్త్తిక్కై అవశ్యాపేక్షితమ్. ఎమ్బెరుమానార్ తిరువడికళిల్ ప్రావణ్య మిల్లాద దుర్మానికళుడన్ సహవాసమ్ వరున్దియుమ్ పరిహరణీయమ్.

ఎమ్బెరుమానార్ తిరువడిగళే శరణమ్
జీయర్ తిరువడిగళే శరణమ్
చరమగురునిర్ణయమ్ ముగిన్దిరుక్కిఱదు

భగవానుని అర్చనం. అతడు ఏమి పల్కినా అది భగవానుని మంత్రాన్ని జపించినట్లు. అతడు దేనిని నిరీక్షించినా అది భగవానుని ధ్యానం. అతని శ్రీపాదతీర్థం పరిశుద్ధిని కల్గించడంలో సాటి లేనిది. అతడు భుజించి మిగిల్చిన ఉచ్చిష్టం పరిశుద్ధం చేసేవానిలో గొప్పది. అతని మాటలు అన్నీ గొప్ప మంత్రాలు. అతడు స్పృశించినది అంతా శుద్ధమైనది) అనే రీతిలో వారి తళిహప్రసాదాన్ని స్వీకరించడం, వారి సహవాసంతో కాలక్షేపం సదా కలిగేటట్లుగా సర్వోత్తారకులైన భగవద్రామానుజుల సమక్షంలో నిత్యంగా ప్రార్థిస్తూ, త్రివిధకరణాలతో తదీయుల విషయంలో పరమసమృద్ధ్యైకప్రయోజన బుద్ధితో స్వరూపానికి తగినట్లుగా ముందు అడుగును గమనించి చూచి ప్రవర్తించడం చాలా అపేక్షితం. భగవద్రామానుజుల శ్రీచరణాలలో ప్రావణ్యం లేని దుష్టులతో సహవాసం శ్రమపడి అయినా విడచిపెట్టాలి.

ఎమ్బెరుమానార్ తిరువడిగళే శరణమ్
జీయర్ తిరువడికళే శరణమ్
ఎఱుమ్బియప్పా తిరువడికళే శరణమ్
చరమగురునిర్ణయం – ఆంధ్రానువాదం సంపూర్ణం.